

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చారిత్రాత్మక నిర్ణయం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి


నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 11

నల్గొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్

2వ పేజీలో...


నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 12, ఫిబ్రవరి 2025 16 పేజీలు


# పూర్తైన నామినేషన్ల పరిశీలన

**ఒక నామినేషన్ తిరస్కరణ.. 22 నామినేషన్లు సక్రమం**

**ఈనెల 13న ఉపసంహరణ**

**ఊపందుకున్న ప్రచారం.. పెరిగిన ఓటర్లు**



**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** నల్లగొండ ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ సోమవారం ముగిసింది. మంగళవారం నల్లగొండలో నామినేషన్లను పరిశీలించారు. మొత్తంగా 23 మంది 50 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా పరిశీలనలో ఒక నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు అధికా రులు పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థి తండు ఉపేందర్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. నామినేషన్ పత్రాలపై ఆయన సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి నామినేషన్ను తిరస్కరించారు. 22 మంది అభ్యర్థులు ప్రస్తుతం బరిలో నిలిచారు. ఈనెల 13న ఉపసంహరణ ఉంది. ఆ తర్వాత ఎంతమంది ఎన్నికల బరిలో నిలుస్తారు స్పష్టత వస్తుంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎజెండా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నారు. అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారాన్ని వేగవంతం చేశారు.

ఈనెల 27న పోలింగ్ జరగనుంది. సమయము 15 రోజులు మాత్రమే ఉండడంతో అభ్యర్థులు ప్రచార పర్వంలో మునిగారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. 191 మండలాల పరిధిలో 200 పోలింగ్ బూతులను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయానికి 12 జిల్లాల్లో 24,906 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారము తుది జాబితా ప్రకటించారు.25, 797 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా పురుషులు 15,483 మహిళలు 10,314 మంది ఉన్నారు. ఈసారి పురుషులు మహిళలు కలుపుకొని 892 మంది ఓటర్లు పెరిగారు. ఈనెల 13న ఉపసంహరణ అనంతరం 14న ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాలను రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తారు. నల్లగొండ జిల్లాలో 37 పోలింగ్ బూతులు ఉండగా 4,683 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 పోలింగ్ బూతులకు గాను 2,664 మంది ఓటర్లు నమోదు అయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 పోలింగ్ బూతుల గాను 984 మంది ఓటర్లు ఉన్నారు. ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ బూతులు 4,089 మంది ఓటర్లు ఉన్నారు.



2 లో..




2 లో..

# రిజర్వేషన్లపై.. ఉత్కంఠ

- -అందరి చూపు రిజర్వేషన్‌లపైనే
- -జిల్లాలకు చేరిన ఎన్నికల గుర్తులు
- -నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా పోలింగ్‌కు సిద్ధమే అంటున్న అధికారులు

**భువనగిరి, ప్రభాతవార్త :** ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే రానుండడంతో రిజర్వేషన్‌ల ప్రక్రియపై ఉత్కంఠ జిల్లాలో నెలకొంది. అందరి చూపు రిజర్వేషన్‌లపైనే నెలకొంది. వాస్తవంగా తొలుత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకుపోతున్న తరుణంలో ఫిబ్రవరి మొదటి వారంలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం తెరపైకి తేవడంతో అధికారులు తొలుత కొంత గందరగోళానికి గురయ్యారు. ఎన్నికల కమీషన్ నుంచి అందుతున్న ఆదేశాల మేరకు స్థానిక అధికార యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు సంబంధించిన ఎన్నికల పర్వాన్ని పూర్తి చేసేందుకు జడ్పీసీఈవో ఏర్పాట్లను పూర్తి చేయిస్తున్నారు.



# ధాన్యం సేకరణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

2వ పేజీలో...

భువనగిరి ఫిబ్రవరి 11ప్రభాతవార్త

ధాన్యం సేకరణ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి(రబీ) 202425 కు సంబంధించి ధాన్యం

## గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులది

# కీలక పాత్ర

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త, ఫిబ్రవరి 11

మంగళవారం ఆదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజి వన్, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు



2వ పేజీలో...

# పూర్తైన నామినేషన్ల పరిశీలన



**(మొదటి పేజీ తరువాయి..)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 పోలింగ్ బూతులు 2022 మంది ఓటర్లు ఉన్నారు. ములుగు జిల్లాలో 9 పోలింగ్ బూతులు 628 మంది ఓటర్లు ఉన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏడు పోలింగ్ బూతులు 329 మంది ఓటర్లు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 16 పోలింగ్ బూతులు 1,663 మంది ఓటర్లు ఉన్నారు. వరంగల్ జిల్లాలో 13 పోలింగ్ బూతులు 2,352 మంది ఓటర్లు ఉన్నారు. హనుమకొండ జిల్లాలో 15 పోలింగ్ బూతులు 5,215 మంది ఓటర్లు ఉన్నారు. జనగామ జిల్లాలో 12 పోలింగ్ బూతులు 1,002 మంది ఓటర్లు ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో నాలుగు పోలింగ్ బూతులు 166 మంది ఓటర్లు ఉన్నారు. యుటిఎఫ్ మద్దతుతో అలుగుబెల్లి నర్సి రెడ్డి మరోసారి పోటీకి సిద్ధమయ్యారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పులి సర్వోత్తమ రెడ్డి పోటీ చేస్తున్నారు. పీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టి పి ఆర్ టి యు మద్దతుతో పోటీ చేస్తున్నారు. పి ఆర్ టి యు టీఎస్ మద్దతుతో పింగళి శ్రీపాల్ రెడ్డి పోటీ చేస్తుండగా స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నా రు. కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి పార్టీలు నామినేషన్లు వేయలేదు. పోలింగ్ సమయం పక్షం రోజులు మాత్రమే ఉండడంతో ఆయా పార్టీల సంఘాల అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచారు. నామినేషన్ల పరిశీలన నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాష్ట్ర పర్యావరణ అటవీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టే గోదాముని ఆయన తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవర్ తో సమీక్షించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆయన సూచించారు. పోలింగ్, లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీని ఆదేశించారు. మరోసారి వచ్చి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేస్తానని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో సౌకర్యాలను కల్పించాలన్నారు.

## రిజర్వేషన్లపై ఉత్కంఠ

**(మొదటి నీపేజీ తరువాయి..)**

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని యాదాద్రి జిల్లాలో 178 ఎంపీటీసీ స్థానాలకు, 17 జడ్పీటీసీ స్థానాలకు, సూర్యాపేట జిల్లాలో 235 ఎంపీటీసీ స్థానాలకు, 25 జడ్పీటీసీ స్థానాలకు, నల్గొండ జిల్లాలో 352 ఎంపీటీసీ స్థానాలకు, 33 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేయిస్తున్నారు. ఇందుకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను ముద్రణ చేసే కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపైనే జరిగనుండడంతో ఆయా పార్టీల నేతలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాడర్‌ను ఎన్నికల వైపు సమాయత్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా … 2019లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో 93 స్థానాలను, బీసీలకు రిజర్వేషన్ చేస్తే 121 స్థానాలు, సూర్యాపేట జిల్లాలో 29 స్థానాలను రిజర్వ్ చేస్తే 79 స్థానాల్లో, యాదాద్రి జిల్లాలో 39 స్థానాలను రిజర్వ్ చేస్తే 51 స్థానాల్లో బీసీ నేతలు జైత్రయాత్ర కొనసాగించారు. ఇటీవల ప్రభుత్వం త్వరలో జరగనున్న ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని సాక్షాత్తు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీను ఇవ్వడంతో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశావాహులు బీసీ కేటగిరిల నుంచి పోటీ చేసేందుకు పోటీ పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తును ముమ్మరం చేశారు. కాగా 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 117 స్థానాలను రిజర్వేషన్ చేస్తే 195 స్థానాలు, నల్గొండ జిల్లాలో 209 స్థానాలు రిజర్వ్ చేస్తే 288 స్థానాలు, సూర్యాపేట జిల్లాలో 171 స్థానాలను రిజర్వేషన్‌లో కేటాయిస్తే 223 స్థానాల చొప్పున బీసీ సామాజిక వర్గాల నుంచి పోటీ చేసి విజయదుంధుభి మోగించారు. ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం రిజర్వేషన్‌లను అమలు చేస్తామని, స్పష్టమైన ప్రకటన చేయడంతో అటు సర్పంచ్, ఇటు ఎంపీటీసీ స్థానాల్లో వెనుకబడిన సామాజిక వర్గాల నుంచి పోటీ రోజు రోజుకు పెరుగుతుంది. ఎన్నికల ఏర్పాట్లు పూర్తి కావడంతో నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలకు తాము సిద్దమేనన్న ధీమాలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పూర్తి చేస్తున్నారు. రొటేషన్ విధానానికి ప్రభుత్వం మొగ్గు చూపడంతో ఏ గ్రామం ఎస్సీ, ఎస్టీ కేటగిరిలకు కేటాయించబడతాయో తెలియక క్షేత్రస్థాయిలో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహుల్లో నరాలు తెగే ఉత్కంఠ మధ్య ప్రభుత్వ నిర్ణయం వైపు నిరీక్షణలు చేస్తున్నారు. మరో రెండు రోజులు గడిస్తే రిజర్వేషన్‌ల ప్రక్రియపై తొలగించే అవకాశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

## ధాన్యం సేకరణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సేకరణ గురించిన సన్నాహక సమావేశం మంగళవారం రాయగిరిలోని లింగ బసవ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగినటువంటి ఈ సమావేశానికి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలంలో ధాన్యం సేకరణ సజావుగా జరిగిందని , అదేవిధంగా రానున్న యాసంగి పంట కాలంలో అధిక దిగుబడి రానున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఇప్పటినుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన సన్నాహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గత సీజన్ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు తల ఎత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ,ఏజెన్సీ అధికారులు మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గ్రామస్థాయిలో క్రమ పద్ధతిన దశలవారీగా కోతలు జరిగేటందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాని కొరకు హార్వెస్టర్ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయమని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్ లో గత సీజన్ కంటే రెట్టింపు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నందున దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో , మిల్ పాయింట్లలో సరిపడు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నా రు.రానున్న వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో మంచినీటి వసతి , టెంట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సీజన్ లో అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతి కేంద్రం కు అనువైన ఎగువ ప్రాంతంలో ఉన్న స్థలాన్ని గుర్తించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఒక్కొక్కరికి 30 చొప్పున టార్పాలిన్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. జిల్లాలో సుమారు 395 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి వచ్చిన ధాన్యాన్ని క్రమ పద్ధతిలో తగు నాణ్యత పరిమాణాలతో తీసుకోవాలన్నా రు. కేంద్రం నిర్వహణలో బుక్ కీపింగ్ ,ట్యాబ్ ఎంట్రీ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ధాన్యం చెల్లింపుల విషయంలో వెనువెంటనే ఓపిఎంఎస్ లో టాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్ల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గాను నాణ్యమైన తూర్పార పట్టిన ధాన్యాన్ని తగినంత తేమశాతంతో కొనుగోలు చేసి పంపాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా సహకార అధికారి శ్రీధర్ , మరియు జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి సాయి కృష్ణ, జిల్లా కోపరేటివ్ అధికారి రవీందర్, సహాయ పౌర సరఫరాల అధికారిని రోజా , జిల్లాలో కొనుగోలు కేంద్రనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయం

**(మొదటి పేజీ తరువాయి..)**

గుత్తా సుఖేందర్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయం ఏ రాష్ట్రంలో నిర్వహించని విధంగా 94,863 ఎనిమినేటర్స్ 9628 సూపర్వైజర్స్, 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా కేవలం 50 రోజుల్లో ఈ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో 97 ప్రజలు 97శాతం వివరాలు నమోదు చేసుకున్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న జనాభా లెక్కలకు ప్రభుత్వ నిర్వహించిన సర్వే లెక్కలు సరి కావడం లేదు, దీనికి ప్రధాన కారణం ఒక్కొక్కరికి రెండు చోట్ల ఓట్ల హక్కు ఉండటం, ఓటర్ జాబితాని ఆధార్ కి మనసంతానం చేయకపోవడం ఒక ప్రధాన కారణం. గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డ్స్ లబ్ధిదారులు ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం రేషన్ కార్డ్స్ ని ఇచ్చి ఇస్తుంది అలాగే బిపిఎల్,ఏపిఎల్ కార్డ్స్ ఇవ్వాలని నేను ముఖ్యమంత్రి కి లేఖ రాశాను. దీనికి సీఎం అనుకూలంగా స్పందించారు. బిపిఎల్,ఎపిఎల్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 12,728 గ్రామపంచాయతీలో బీసీలకు రిజర్వు చేసిన స్థానాలు 2625 అంటే 20.62 శాతం, కానీ మొత్తం బీసీ అభ్యర్థులకు గెలిచిన స్థానాలు 4274 అంటే 33 శాతం,అలాగే ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం స్థానాలు 571 అందులో బీసీలకు కేటాయించిన స్థానాలు 12 24 అంతే 21 కానీ బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాలు వారికి కేటాయించిన సీట్లు అన్నీ కలిపి 22 అంటే 38 గెలిచారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి.అధికారులు ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం సబబు కాదన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర

**(మొదటి పేజీ తరువాయి..)**

తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని ఆమె తెలిపారు. ఎన్నికల లో ఎలాంటి పక్షపాతానికి ,బంధుప్రీతికి తావు లేకుండా పనిచేయాలని, ఒకవేళ ఎన్నికల్లో ఎవరైనా పొరపాట్లు చేసినట్లయితే ఎవరిని ఉపేక్షించడం జరగదని, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది నేరుగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తుంటారని, అందువల్ల పూర్తి అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ,నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండే ఉద్యోగులందరూ రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం జారీ చేసే ప్రవర్తనా నియమావళి పరిధిలో ఉంటారని, వీటన్నిటిని తూ.చా తప్పకుండా పాటించి జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని చెప్పారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తోపాటు, అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి తప్పులు చేయవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆమె చెప్పారు. అంతకుముందు జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల విషయమై 66 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రిటర్నింగ్ అధికారులు హ్యాండ్బ్యాక్ ను బాగా చదువుకోవాలని, రిటర్నింగ్ అధికారులు చేయాల్సిన విధులపై చెక్ లిస్టును జాగ్రత్తగా పరిశీలించాలని ,ఎన్నికల సామాగ్రి మొదలుకొని అన్ని విషయాల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి నామినేషన్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, మాస్టర్ ట్రైనర్ బాలు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పశువుల దొంగ ముఠా అరెస్టు

### ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య తనకున్న రెండు ఆవులను వ్యవసాయ కొట్టంలో కట్టివేయగా అదే రోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు వాహనంలో వచ్చి ఆవులను దొంగలించారని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. అక్రమ పశువుల దొంగతనాల కేసును అత్యవసరంగా రిస్క్ తీసుకొని దేవరకొండ ఏఎస్పీ మోనిక, సిఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ల ఆధ్వర్యంలో పోలీస్ వారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నేరస్తులను గుర్తించారు. మంగళవారం రోజు వాహనాల తనిఖీల్లో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో నేరస్తులను పట్టుబడి చేసి విచారించగా వారివద్ద నుండి ఏడు గేదెలు, రెండు ఆవులు లను స్వాధీనపరచుకున్నారు. వాటి విలువ సుమారు 6 లక్షల రూపాయలు ఉంటాయని అంచనా వేశారు. పట్టుబడ్డ వారిని లోతుగా విచారించగా పశువుల దొంగతనల నేరస్తులు డిండి, దేవరకొండ, యాచారం, కొండమల్లేపల్లి ప్రాంతాలలో పశువులను దొంగిలించినట్లుగా అంగీకరించారు. పశువుల దొంగతనాల నేరస్తులు గుండెబోయిన రామకృష్ణ తండ్రి కృష్ణ



తాళ్లగడ్డ మిర్యాలగూడ. పులిపాడు గురజాల గుంటూరు. 2. షేక్ యూసుఫ్ తండ్రి అహ్మద్ అలీ షాబునగర్, మిర్యాలగూడ. 3. పూల లక్ష్మణ్ తండ్రి దుర్గయ్య, పూలగూడెం, చలకుర్తి గ్రామం పెద్దవూర మండలం. పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కేసును దేవరకొండ ఏఎస్పి మోనిక పర్యవేక్షణలో కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి వారి సిబ్బంది హేము నాయక్ , భాస్కర్, మాజిద్, రమేష్ చాక చక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. అనంతరం దేవరకొండ ఏఎస్పీ పశువుల దొంగతనల కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించి రివార్డులు అందించారు.

# కులగణనలో పారదర్శకత లేదు: మాజీ ఎమ్మెల్యే భగత్

***హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:***



రాష్ట్ర ప్రభుత్వం కులగణను అస్తవ్యస్తంగా నిర్వహించిందని దీన్ని చిత్తు కాగితం లాగా భావిస్తున్నామని, కులగణనలో పారదర్శకత లేదని నాగార్జున సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోనే తన క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు చట్టబద్ధత ఉందని, సమగ్ర కుటుంబ సర్వే చట్టబద్ధత లేదని గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ ప్రభుత్వంలో కులగణన చేసిన అధికారులే గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో సమగ్ర కుటుంబ సర్వే చేశారన్న విషయాన్ని గుత్తా సుఖేందర్ రెడ్డి మరిచారన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో రెండు లక్షల మంది జనాభా పెరిగారని చెప్పడంతో ప్రభుత్వం కులగణన ఎంత పారదర్శకత్వం ఇట్టే అర్థమవుతుందన్నారు. 2014లో 51 శాతం ఉన్న బీసీలు 46 ఎలా తగ్గారని ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని ప్రభుత్వ పరిపాలనవైపు నుంచి దృష్టి మళ్లించేందుకు కులగణన నివేదికను బయటికి తీసింది తప్ప మరొకటి కాదని, బీసీల మెప్పు పొందేందుకే ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కులగణనే రేపటి స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారనుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బీసీలు భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. అనంతరం 2025 బిఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్ ను సాగర్ నియోజక వర్గం లోని బూత్ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు, బొల్లం రవి, జటావత్ రవి నాయక్, వడ్డే సతీష్ రెడ్డి, నల్గొండ సుధాకర్, పామోజు వెంకటాచారి, బొల్లం సైదులు, సురభి రాంబాబు, కాట్నం నాగరాజు గౌడ్, రవి నాయక్, శ్రీకర్ నాయక్, నూనె ఉపేందర్ , ఆదిమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతన తోనే మానసిక ప్రశాంతత

***పెద్దవూర,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త***



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలం లోని రామన్నగూడెం తండా నందు శ్రీ ముత్యాలమ్మ తల్లి ని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత భక్తి భావాలను పెంపొందించు కోవాలన్నారు. మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండా లన్నారు. ఈ కార్యక్రమంలో సల్ల హనుమంత్ రెడ్డి, మంచుకొండ సురేష్, మోహన్ నాయక్, రవి, కిరణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:** అనుముల మండలం, రామడుగు గ్రామానికి చెందిన అనుముల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు తండ్రి కూరాకుల లింగయ్య యాదవ్ అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో మంగళవారం సాయంత్రం నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లను పరా మర్శించారు. ఈ సందర్భంగా లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. కార్యక్రమంలో మజ్జిగపు నర్సిరెడ్డి, పల్లెబోయినా సైదయ్య, కడారి లింగయ్య, గద్దెల నర్సింహా, కూరాకుల సోములు, కూరాకుల అంజయ్య, పిల్లి నారాయణ, పిల్లి రామయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సమాచారహక్కు ప్రచార్ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

***చింతపల్లి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచారహక్కు ప్రచార్ సమితి క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ హర్షద్,ఆర్ఐ సునీత,రాష్ట్ర అధ్యక్షులు ,వ్యవస్థాపకులు కాట్రావత్ రాజు నాయక్,జిల్లా కార్యదర్శి ఏనుగుల వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు చెట్టిమల్ల సురేష్, ఉపాధ్యక్షులు గంట జగదీష్ యాదవ్,కార్యదర్శి చట్టిపమల్ల నాగార్జున, బిజెవైఎం నాయకులు గొడ్డేటి మధు,వడ్లకొండ ఆనంద్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు


# దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష ఖరారు

***కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :***

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఓ కిరాణం దుకాణం ముందు మధ్యాహ్నా సమయంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గత సంవత్సరం అక్టోబర్ 10.2024 సంవత్సరంలో కంచర్ల గ్రామం భిక్కనూరు మండలం కామారెడ్డి జిల్లాకు చెందిన కొప్పు నగేష్ తండ్రి స్వామి వయసు 27 సంవత్సరాలు ద్విచక్ర వాహనాన్ని దొంగిలించడం జరిగింది.దొంగిలించిన ద్విచక్ర వాహన యజమాని సన్నగళ్ల మల్లేష్ తండ్రి లక్ష్మయ్య నివాసం దేవరకొండ స్థానిక కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అట్టి ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన నిందితున్ని అక్టోబర్ 20.2024 వ సంవత్సరంలో పట్టుబడి చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధించిన కేసులో నిందితుడు కొప్పు గణేష్ కి మంగళవారం రోజు దేవరకొండ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె వి ఎస్ హరీష్ బాబు దొంగతనం చేసిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగిందని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తికి సంబంధించిన అన్ని ఆధారాలు సేకరించి కోర్టుకు హాజరు పరిచిన పోలీసు సిబ్బందిని అదనపు జూనియర్ సివిల్ జడ్జి అభినందించారు.

# కళేబరాలకు తరలిస్తున్న గోవుల పట్టివేత

### ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** : కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామ పరిధిలో గల జేత్య తండా నుండి మంగళ వారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హను మంతు, గణేష్, జహంగీర్, గణేష్ అనే వ్యక్తులు కొండమల్లేపల్లి చౌరస్తా మీదుగా బొలెరో వాహనంలో 10 గోవులను విచక్షణా రహితంగా పడవేసి హైదరాబాదు కళేబరాలకు తరలిస్తుండగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేసి గోవులు ఉన్న బొలెరో వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. అనంతరం సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి పట్టుబడ్డ గోవులను వెల్దండ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలి మృతి



**అడ్డగూడూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** మండలంలోని బొడ్డుగూడెం గ్రామ సమీపాన వలిగొండ తొర్రూరు జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మృతి చెందింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేటకు చెందిన జాబినా బేగం(53) మోత్కూర్ మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. ఆమె అడ్డగూడూరు స్కూల్ జరిగే కాంప్లెక్స్ మీటింగ్ కొరకు తన స్కూటీపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీ కొట్టి తలపై నుంచి వెళ్ళింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# వ్యక్తిపై దాడిచేసిన 4 గురు వ్యక్తులపై కేసు నమోదు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పట్టణానికి చెందిన గంజి శివ పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ముత్తయ్య మంగళ వారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 0830 గంటల సమయం లో తన షాప్ మూసివేసి తిరిగి తన యెక్క ఇంటికి మోటార్ బైక్ పై వెళ్తుండగా శాంతి స్తూపం వద్దకు రాగానే హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కస్తాల యా కూబ్ మరో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు గంజి శివ మోటార్ సైకల్ ను అడ్డగించి క్రిందపడవేసి కొట్టి గాయపరచా రని పిర్యాధు చేశాడని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు

# రక్షణ కంచెలేని ట్రాన్స్ఫార్మర్

## ఆదమరిస్తే అంతే విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

## భయం గుప్పెట్లో తల్లిదండ్రులు

**అనంతగిరి ఫిబ్రవరి 10 ప్రభాత వార్త:** రక్షణ కంచెలేని ట్రాన్స్ఫార్మర్ తో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది.మండల పరిధిలోని కొత్త గోల్ తండా ప్రైమరీ స్కూల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. ట్రాన్స్ఫార్మర్కు రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సి ఉన్నా సంబంధిత అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.దీంతో ట్రాన్స్ ఫార్మర్ పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం వాటిల్లు తుందో అని తల్లితండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు.పక్కనే ఉన్న రోడ్డు గుండా నిత్యం గ్రామస్థుల రాకపోకలు సాగిస్తుంటారు.పైగా ట్రాన్స్ఫా ర్మ్ తక్కువ ఎత్తులో ఉండటంతో చిన్న పిల్లలకు అందుతుంది.అటువైపుగా వెళ్లాలంటే ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అని ప్రజలు అంటున్నారు.ఏ నిమిషంలో అయినా ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నపటికీ విద్యుత్ శాఖ అధికారుల పట్టనట్టు ఉండడం పై ప్రజలు మండి పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కవచాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,ఇప్పటికైనా అధికారులు, స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేసి పిల్లల ప్రాణాలకు ప్రమాదం జరగకుండా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ట్రాన్స్ఫార్ వరకు రక్షణ కంచ ఏర్పాటు చేయాలి బానోతు బాబు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్/ మాజీ సర్పంచ్ కొత్త గోల్ తండా పాఠశాలలో ప్రమాదంగా ట్రాన్స్ఫార్ ఉండడంతో విద్యార్థులు ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందని తల్లిదండ్రులు భయాందోళనలు గురవుతున్నారు.విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్ వరకు రక్షణ కంచ ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డుకి పక్కనే ట్రాన్స్ఫార్మర్లతో మున్ముందు ఎలాంటి సమస్యలు ఏర్పడతాయని భయం ఉంది అధికారులు పాఠశాల నుండి ట్రాన్స్ఫార్మర్ను తీసి సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది.






## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* మండలంలోని సిరిపురం, కరివిరాల విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్తు లైనులకు అడ్డుగా ఉన్న కంపచెట్లను నేడు తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె. సైదయ్య తెలిపారు. 11 కెవి ఫీడర్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు సిరిపురం, నారాయణపురం నారాయణపురం, కరివిరాల గ్రామాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

*కోదాడ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన. విద్యార్థులకు మంగళవారం బహుమతుల ప్రధానో త్సవం కార్యక్రమం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టును నిర్వహించడం అభినంద నీయమన్నారు. మొట్టమొదటిసారిగా ఎక్కడ నిర్వహించని విధంగా గ్రాండ్ టెస్ట్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించారని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గత కొంతకాలంగా జర్నలిస్టులు ప్రభుత్వ నుండి ఇళ్ల స్థలాలు అందకుండా ఇబ్బందులు పడుతున్నారని తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో జర్నలిస్టుల కల త్వరలోనే సాకారం అవుతుందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారితో తనకు విడదీయరాని పరిచయం ఉందని, తప్పనిసరిగా జర్నలిస్టుల సమస్యలను ఎదుర్కొంటారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం టి యు డబ్ల్యు జె హెచ్ 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య మాట్లాడుతూ జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమవుతాయని ఆశగా ఎదురు చూసామని కానీ అది సాధ్యం కాలేదని ప్రస్తుత ప్రభుత్వంలోనైన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు. అనంతరం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజనగౌడ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తప్పనిసరిగా కోదాడ నియోజక వర్గ వ్యాప్తం గా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్క రిస్తారని నమ్మకం ఉందన్నారు. అనంతరం కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన ఏపూరి తిరుపతమ్మ, సుదీర్ దంపతులను మీడియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడి శాల రఘు యూనియన్ ప్రధాన కార్యదర్శి హరి కిషన్, ఎంఈఓ సలీం షరీఫ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవేటి శ్రీనివాసరావు, కోలిచలం నరేష్, సిరికొండ శ్రీనివాస్, సోమపంగు గణేష్, పూర్ణచంద్రరావు, యం లక్ష్మణ్,కె సైదులు, యం సురేష్, జి రాము, జి వెంకటనారాయణ, శేఖర్, గోపాల్, వాసు, సంపత్, పాల్గొన్నారు



## తగ్గుతున్న భూగర్భ నీటిమట్టం

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

*నడిగూడెం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండాకాలం వచ్చినట్లు అనిపిస్తుంది. విద్యుత్ వినియోగం కూడా పెరుగుతుంది. మెల్ల మెల్లగా భూగర్భ నీటిమట్టం తగ్గుతోంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 5.38 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. మరో రెండు నెలల పాటు వ్యవసాయ పనులు కొనసాగుతాయి. బోర్ల కింద ఎంతోమంది రైతులు వరి సాగు చేశారు. దీంతో మరింత భూగర్భ జలం లోతుకు పోయే అవకాశం ఉంది. వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం లేకపోలేదు. అందుకే అధికారులు ముందస్తుగా తాగునీటి సమస్య నివారణ చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించారు. నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. కాగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఫ్యాన్లు వినియోగిస్తున్నారు. చలి తీవ్రంగా ఉన్న తరుణంలో రాత్రి వేళల్లో ఫ్యాన్లు బంద్ చేసి దుప్పట్లు కప్పుకుని పడుకున్న జనం ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరగడంతో ఫ్యాన్లకు పని చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. వాతావరణంలో మార్పుతో వరి పైర్లకు తెగుళ్ల సోకుతున్నాయి. మీటర్లు గ్రిరుణ తిరుగుతున్నాయి. ముందు ముందు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టనున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

*కోదాడ, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):* ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు పోటు లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తారీకున హైదరాబాదులో జరిగే బహిరంగ సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఆనాడు అధికారంలోకి రాకముందు 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి, 14 నెలల కాలం గడుస్తున్నా నేటికీ ఒక్క ఉచిత బస్సు తప్ప మిగతా ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసినటువంటి పరిస్థితి లేదు, మాటలకు చేతలకు పొంతన లేనటువంటి విధంగా పరిపాలన కొనసాగుతున్నదని ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తారీకున హైదరాబాదులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని చలో హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగిందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ల దీయకుండా చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వి నరసింహారావు, కామల్ల శ్రీను, అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, పోకల మైసయ్య, విజయ్, వీరబాబు, రవితేజ, నాగేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## సహజ పద్ధతులతో చీడ, పీడల నివారణ

*నడిగూడెం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):*



సహజ సిద్ద పద్దతులతో చీడ పీడలను నివారించవచ్చని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య (గోపి )తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో భాగంగా ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుత రబీ సీజన్ లో సాగులో ఉన్న వరి పంటలో ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ పై సహజ సిద్ద పద్దతులను రైతులకు వివరించారు. నేల ఆరోగ్యం కోసం రసాయన ఎరువులు వాడకుండా జీవామృతం, ఘన జీవామృతం తదితర వాటిని వాడాలని తెలిపారు. చీడ పీడల నివారణకు నీమాస్త్రం, వేప గింజల ద్రావణం, వావిలాకు ద్రావణం, ఆవు మూత్రం పేడ ద్రావణాలు పంటపై పిచికారీ చేసి నివారించవచ్చన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

**మునగాల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** మండల పరిధిలోని బరాకత్ గూడెం లోని వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో కళ్యాణ మహోత్సవ వేడుక కు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు అధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బుధవారం రాత్రి 11 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేదమంత్ర పండితోచరణ మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .కళ్యాణ మహోత్సవానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై తిలకించాలని కోరారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాన్ని గురి కాకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర బడ్జెట్ పై విస్తృతోపాన్యాసం

*ఆలేరు ,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్థశాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ బి రవీందర్ ఆధ్వర్యంలో 2025 26 వార్షిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై విస్తృతోపాన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జయ రాజారాం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో బడ్జెట్ ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని అన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ పి పున్నయ్య అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు తెలంగాణ యూనివర్సిటీ నిజాంబాద్ భారత దేశ ఆర్థిక వ్యవస్థ పై కేంద్ర వార్షిక బడ్జెట్ ప్రభావం అనే అంశంపై విశ్లేషణాత్మక




ఉపన్యాసం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్య రంగమైన విద్యా వైద్య రంగాలపై తక్కువ కేటాయింపులు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు




## మీసేవ కేంద్రాలను సందర్శించిన జిల్లా మేనేజర్

*ఆలేరు, ఫిబ్రవరి 11 ప్రభాత వార్త*



ఆలేరు మండలంలోని పలు మీసేవ కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా మేనేజర్ ఎన్ సాయికుమార్ సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల సర్వీస్ గురించి మీసేవ కేంద్రాల నిర్వాహకులకు తగు సూచనలు సలహాలను అందజేశారు ప్రజలు నిర్ణీత రుసుము చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ ద్వారా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు మరలా దరఖాస్తు చేయనవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు చిక్క శ్రవణ్ కుమార్ ,మనోజ్, తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి కి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో నిత్యపూజల అనంతరం హనుమాన్ ఆలయాన్ని ప్రత్యేకంగా ఆలంకరించారు. ఆంజనేయస్వామికి పూలమాలాంకరణ ,108 తమలపాకుల తో పూజ, వడమాల, పులిహోర ప్రసాదాలతో నిత్యార్చన నైవేద్యం హారతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాలల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది, యరగాని పూర్ణ. తెల్లమాకుల వెంకన్న, గుర్రం ఎంకన్న. శ్రీనివాస్. పద్మ. సావిత్రమ్మ. అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

*తుర్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఫిబ్రవరి 15న జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ మహాధర్నాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భారతదేశంలో బంజారా జనాభా 16 కోట్లు దేశంలో అన్ని రాష్ట్రాల్లో బంజారాలకు ఒకే భాషను మాట్లాడతారని గోర్ బోలిని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి అధికారిక భాషగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## గొర్రెల కాపరి తొట్టె మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*మోటకొండూర్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



తొట్టే మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని య దాద్రి భువనగిరి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. ఆయన మంగళవారం మండల పరిధి లోని అమ్మనబోలులో గ్రామంలో తొట్టె మల్లయ్య గొర్రెల మందపై సోవారం రాత్రి వీధికుక్కలు దాడి చేసి 9 గొర్రెలు చనిపోయాయని మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయలై లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని అన్నారు. చనిపోయిన జీవాలను గ్రామపం చాయతీ, పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని, గాయపడిన జీవాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల పాలకవర్గం, అధికారులు వీధి కుక్కల నుండి జీవాలు, పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ప్రవేశపెట్టిన గొర్రెల బీమా పథకం అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనికోరారు. రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని, 50 సంవత్సరాలున్న గొర్లకాపరులు అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు.

## అర్చకులు రంగరాజన్ పై దాడి అమానుషం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడి అమానుషమని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణి కుమార శర్మ అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి నిత్యం దైవ సేవలో ఉంటూ సర్వేజనా సు ఖినోభవంతు అని ఆశీర్వదించే అర్చకుల మీద హింస పూరితంగా దాడి చేయటం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. యావత్ అర్చక లోకం ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నిత్యం చిలుకూరు బాలాజీ దేవాలయంలో దైవ సేవతో పాటు అర్చకుల సంక్షేమం కొరకు హిందూ ధర్మం కొరకు మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న రంగరాజన్ పైన దాడి చేయడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బొందుగుల నరసింహారెడ్డి సేవలు వెలకట్టలేనివి.

*రాజపేట ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



మాజీ జిల్లా పరిషత్, మదర్ డైరీ, ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి ప్రజలకు రైతులకు చేసిన సేవలు వెలకట్టలేనివని ఆదర్శంగా ఉన్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా సొంత గ్రామమైన రాజాపేట మండలం బొందుగులలో బొందుగుల నరసింహారెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు బంధువులు ఆప్తులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సాపురంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

*రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

రాజపేట మండలం నరసాపురం గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ వివరాలు చెప్పారు. రేఖం నర్సింలు, దుబ్బాసి అంబేద్కర్, ఎల్లు శీను, దుబ్బాసి ప్రశాంత్, మాలి మధు, మాలి బన్నీ, గిద్ద శేఖర్, ఎమ్మ మహేందర్, నీల నరేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం గ్రామం చెందిన నాయకులు, మాజీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గాయపడిన పంచాయతీ కార్యదర్శికి ఆర్థిక సహాయం

*మోటకొండూర్ ఫిబ్రవరి 11*

మండలంలోని చాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి చెన్నూరి రాజశేఖర్ ను ఇటీవల అపరిచితుల వ్యక్తులు దాడి చేసి గాయపర్చగా మండల ,ఎంపిడిఓ స్టాఫ్,ఎంపీవో , గ్రామ పంచాయతి కార్యదర్శులు, మండల కంప్యూటర్ ఆపరేటర్లు మంగళవారం 50వేల రూపాయలనుఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు....

## 7 ఎంపీటీసీలకు 22411 ఓటర్లు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలకు గాను 22411 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు విడుదల చేసిన జాబితాలో పేర్కొన్నారు, మండలంలోని దాచారం ఎంపీటీసీ స్థానానికి 3014 ఓటర్లు, మేడారం 3998 ఓటర్లు, కల్లూరు 2082 ఓటర్లు, పెంచికల్ దిన్న 2531 ఓటర్లు, సోమవరం2768 ఓటర్లు, చిల్లేపల్లి 2940 ఓటర్లు, దిర్శించర్ల5078 ఓటర్ల జాబితాను విడుదల చేశారు

# శివన్నగూడ రైతుల సహకార సంఘంలో భారీగా రూ.75లక్షల 50వేలు స్వాహా

...తిలా పాపం...తలా పిడికెడు అన్న చందంగా రిటైర్డ్ ఉద్యోగితో సహా

...రైతుల కష్టార్జితం ప్రభుత్వ ఉద్యోగుల పంపకాలు





**మర్రిగూడ, 11ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
మర్రిగూడ మండలంలో ఉన్న రెండు సేవా సహకార సంఘాలలో పరోక్షంగా రైతుల కష్టార్జితాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు దోచుకోవడం పరిపాటిగా మారింది. గతంలో మర్రిగూడ రైతుసేవా సహకార సంఘంలో ఇంచుమించు 38 లక్షలు స్వాహా చేయగా, ఇటీవల శివన్నగూడ రైతుసేవా సహకారసంఘంలో 75 లక్షలపైన రిటైర్డ్ ఉద్యోగులతోసహా ,మరో ఇద్దరు సహ ఉద్యోగులు స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. శివన్నగూడ రైతుసేవా సహకారసంఘంలో 3,674 మంది రైతులు సభ్యతం ఉన్నారు. 1981లో స్థాపించబడిన ఈ రైతుసేవా సహకారసంఘం నాటినుంచి నేటి వరకు రైతులను ప్రత్యక్షంగా, పరోక్షంగా దగా చేస్తున్నారన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాలకవర్గానికి తెలియకుండా అందులో పని చేసే కొందరు అధికారులతోసహా సహ ఉద్యోగులు 2016నుండి 2024 వరకు 75లక్షల 50వేల రూపాయలు ఒక్కొక్కరుగా జిల్లా సంబంధిత ఉన్నతాధికారులకు 12.12.2024లో ఫిర్యాదు చేశారు. దీంతో 24.1.2025న షోకాజ్ నోటీసు జారీ చేయడంతో సదరు ఉద్యోగు రికవరీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సొసైటీకింద 20 ఎకరాల మాగాణి, రెండు గోదాములు, రెండు బిల్డింగులు సహా సంబంధిత రైతులకు సహకారం అందించబడుతుంది. అయితే ప్రభుత్వ పథకాలనుండి లభించే రుణమాఫీలను నేరుగా తమ ఎకౌంట్‌లోకి మార్చు కొని స్వలాభాపేక్ష పొందుతున్నవారిపై కఠిన చర్యలు చేపట్టాలని మంగళ వారం పాలకవర్గ సమావేశంలో చైర్మన్ బాలం నరసింహను సభ్యులు కోరారు. గత 5 సంవత్సరాలుగా స్వాహా చేస్తున్నవారిపై నిఘా ఎందుకు పెట్టలేదని సభ్యులు మేతరి యాదయ్యతోసహా పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంపకాల్లో సమన్యాయం జరగకపోవడంవల్ల గత ఐదు ఆరు నెలలుగా స్వాహా చేసిన ముగ్గురినిగాని, డబ్బులునగానీ బయటకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

**ఈ విషయంపై బాలం నరసింహులును వివరణ కోరగా...**

జిల్లా ఉన్నతాధికారి ఆదేశాలమేరకు రికవరీ చేసేందుకు సంసిద్ధమైనట్లు తెలిపారు. అయితే ఈ నెల 15లోగా సహకార సంఘం చైర్మన్ పదవి పూర్తి అవుతున్న సందర్భంగా ఇలాంటి అవకతవకలను బట్టబయలు చేయడం కొసమెరుపు.

పాలకమండలి సమావేశంలో పాల్గొన్నవారు అధ్యక్షులు బాలం నరసింహ, ఉపాధ్యక్షులు రంగినేని యాదగిరిరావు, డైరెక్టర్లు పొగాకు నర్సింహ్మ, వంగాల రవీందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, తోటకూరి ఎల్లయ్య, కారింగు చంద్రయ్య, మార్నేని లావణ్య, మేకల సైదమ్మ, దామెర సత్తమ్మ, రమావత్ సూర్య, మాతంగి నర్సింహ, మాతంగి రాములు, పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

..ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బాలికల వసతి గృహం తనిఖీ

..శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్‌ను వేరే ప్రాంతానికి తరలించాలి

...రిజిస్టర్లు, ఫార్మసీ పరిశీలన

...జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చండూరు, ll ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాతా శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారిని ఆదేశించారు., విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని సంబందిత అధికారులకు సూచించారు. మంగళ వారం చండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ రిజిస్టర్లను, ల్యాబ్. ఆసుపత్రి పరిసరాలను, గదులను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, మందుల స్టాక్ గురించి మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. నార్మల్ డెలివరిలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు 2023 సంవత్సరంకన్నా ముందు ఉన్నమందులను ఇవ్వవదని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. హాస్పిటల్ గోడలు శిథిలావస్థలో ఉండటం గమనించిన కలెక్టర్ ఆరోగ్య కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని సంబందిత అధికారులకు సూచించారు. అనంతరం బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ దశరథ, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి ,హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

# టీచర్లు కేంద్రాలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

..మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

...విద్యార్థులను విద్యతోపాటు పౌష్టికరంగా మెరుగుపరచాలి

...ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి

**మునుగోడు, ll ఫిబ్రవరి, ప్రభాతవార్త:** టీచర్లు అంగన్వాడీ కేంద్రాలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి అన్నారు. మంగళ వారం మనుగోడు ప్రాజెక్టులోని మునుగోడుతోపాటు చీకట ిమామిడి, వెల్మకన్నె, గట్టుప్పల్ అంగన్వాడీ సెంటర్లను ఆమె సందర్శించారు. ప్రీస్కూల్ పిల్లలు ,వారి కార్యక్రమాలను పరిశీలించారు. సర్వేలో ఉన్న పిల్లల తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం పిల్లలకు మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారా, బియ్యం, పప్పు, ఎగ్స్ తదితర వంట సరుకుల క్వాలిటీని పరీక్షించారు. ఎన్‌హెచ్‌టిఎస్ పోషణ్ ట్రాకర్ యాప్‌లను పరిశీలించడంతో పాటు సామ్ మామ్ పిల్లలకు అందించే బాలామృతం ప్లస్ తినిపిస్తున్నారా అనే విషయాలను టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిడి కృష్ణవేణి మాట్లాడుతూ మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులను విద్యతోపాటు పౌష్టికరంగా మెరుగుపరచాలని ,అన్ని సెంటర్‌లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ప్రీస్కూల్ పిల్లలు చేసిన కార్యక్రమాలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏసిడిపివో డి. వెంకటమ్మ, సూపర్వైజర్లు ఎం. శిరీష, జె. యాదమ్మ ఉన్నారు.






# చిలుకూరు ఆలయ అర్చకుడిపై జరిగిన దాడి హేయమైనది

.....నియోజకవర్గ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్‌శర్మ



**చండూరు, ll ఫిబ్రవరి, ప్రభాతవార్త:** చిలుకూరు బాలాజి ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడి చాలా హేయమైనదని ,ఇలాంటి దాడులు సమాజ శ్రేయస్సుకు మంచిది కాదని మునుగోడు నియోజకవర్గం బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్‌శర్మ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి దాడిని ఖండిస్తున్నామని, దాడి చేసిన వ్యక్తులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ,కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బ్రాహ్మణులపై, అర్చకులపై దాడులు జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కార్యదర్శి మాడ పాపయ్యశర్మ, కోశాధికారి వేమవరపు వెంకటరమణశర్మ ఉన్నారు.

# డాన్‌బోస్కో కళాశాల కరస్పాండెంట్ విదేశీ పర్యటన

**చండూరు, 11ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
స్థానిక డాన్‌బోస్కో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ అంతర్జాతీయ డాన్‌బోస్కో మహాసభలు(29వ జనరల్ చాప్టర్) ఇటలీలోని ట్యూరిన్, రోమ్ నగరాలలో జరగబోయేవాటిల్లో పాల్గొనేందుకుగాను వెళుతున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఫాదర్ బాలశౌరిరెడ్డి, అధ్యాపక బృందం ,విద్యార్థిని విద్యార్థులు ఫాదర్ రాజేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఫాదర్ మాట్లాడుతూ డాన్ బోస్కో సంస్థలు ప్రపంచంలో నేడు 147 దేశాలలో యువతకు విద్య, సామాజిక సాంస్కృతిక సేవలను అందిస్తూ ఎంతోమందికి చేయూతనందిస్తుందని, ఈ నెల 16వ తేదీనుండి జరగబోయే అంతర్జాతీయ మహాసభల్లో పాల్గొనే అవకాశం రావడం అదృష్టమన్నారు. ముందుముందు ఈ సంస్థ ద్వారా చండూరు, నల్లగొండ జిల్లాలో విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో 50మంది ఉపాధిహామీ కూలీలు పని చేయాలి

....డిఆర్‌డివో శేఖర్‌రెడ్డి

**నాంపల్లి, ll ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో 50మంది ఉపాధిహామీ కూలీలు పని చేయాలని డిఆర్‌డివో వై. శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాంపల్లి మండలంలోని మహ్మదాపురం గ్రామపంచాయతీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 50మందికి తగ్గకుండా కూలీలు పని చేయాలని సూచించారు. గ్రామంలో పనులు సరిగ్గా జరగటం లేదని, శుక్రవారంలోగా పని జరగకపోతే ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటా మని అన్నారు. నీటినిల్వపనులు, రైతులకు ఉపయోగపడే పొలాలకు రోడ్లు, పండ్ల తోటల పెంపకం పనులకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని ,ప్రతి కూలీకి రూ.300 వచ్చే విదంగా పనులు చూపించా లన్నారు. ఫిబ్రరి చివరినాటికి అన్ని నర్సరీలలో వందశాతం స్థానికంగా దొరికే విత్తనాలు గ్రామ అవసరాలకు అనుగుణంగా నర్సరీల్లో మొక్కలు పెంచాలన్నారు. గ్రామానికి ఉపయోగపడేవిదంగా సహజ వనరులు అభివృద్ధి చెందేలా పనులు చేపట్టాలని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి వనమహోత్సవం కింద మొక్కలు నాటడానికి స్థలాలను గుర్తించాలని అన్నారు. రైతులకు పండ్ల తోటలు జామ, బత్తాయి, మామిడి ,తదితర పంటలకు చిన్నసన్నకారు రైతులకు 100శాతం సబ్సిడీతో 3 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చు ఉపాధిహామీపథకం ద్వారా చెల్లింపు చేయడం జరుగుతుందని ,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపివో గుంటుక వెంకటేశ, ఈసి లింగయ్య, టిఏఎస్ అంజయ్య, ఈశ్వరయ్య, భాస్కర్, నాగయ్య, కార్యదర్శి అజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ తిరుమలగిరి మండల మహాసభలు

**విద్యా రంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం**
**ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్**

**తిరుమలగిరి సాగర్ ప్రభావార్త ఫిబ్రవరి ॥ :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల మహాసభకు ముఖ్యఅతిథిలు గా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నా యని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యారు ్థలు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారు అయినా కానీ కదుతున్నామని కాలయాపన చేస్తున్నారు కానీ విద్యార్థులకు సొంత భవనం అందించలేదు బీసీ బాయ్స్ హాస్టల్ కి కూడా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటున్న పరిస్థితి నెలకొంది వీరికి వెంటనే సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలి అధికారంలోకి రాకముందుకు రేవంత్ సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పిన



ముఖ్య మంత్రి కనీసం ఇంత వరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదర్శ పాఠశాలలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని గత ప్రభుత్వం గొప్పలు చెప్పి పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందిస్తామని చెప్పి మర్చిపోయిందని అందుకనే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని చెప్పేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈనెల 19 ,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొం దించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు అనంతరం నూతన అధ్యక్ష కార్య దర్శి లను ఎన్నుకున్నారు కమిటీ సభ్యులుగా దత్తు,తేజ,దివ్య,కీర్తన కార్య దర్శులు గా నవీన్, అధ్యక్షులు గా సాయి ఎన్నుకోవడం జరిగింది ఈ కరిక్రమం లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వేముల కొండ పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జటావత్ రవి, సిఐటియు తిరుమలగిరి మండల కార్యదర్శి షేక్ చాంద్ బాషా,వర్షిత్,అంజి,శివ తదితరులు పాల్గొన్నారు.




## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి ॥** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 17వ వార్డుకి చెందిన కొండ రాములు ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివ రాలను అడిగి తెలుసుకున్నారు.06వ వార్డుకి చెందిన గుల్లోజు పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. 06వ వార్డుకి చెందిన కొండ లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న 19వ వార్డుకి చెందిన చెవుగోని సైదులు, చెవుగోని వెంకన్న ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు..05). 18వ వార్డుకి చెందిన చిన్నెని సైదులు గారు ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ కొండ వెంకన్న గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ ఏ సారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వారం రోజుల్లో చెరువులు నింపాలి

**పనుల్లో జాప్యం కాకూడదు - కలెక్టర్**



**నార్కట్పల్లి, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త** బ్రాహ్మణ వెల్మెంల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నుండి వారం రోజుల్లో ఔరవాణి, అప్పాజీపేట దోమల పల్లి, కాకుల కొండారం,నర్సింగ్ బట్ల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమ వారం ఆమె బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్లతో పాటు ఉదయ సముద్రం ఎడమ కాలువ పనులను సైతం పరిశీలించారు.ఇది వరకే చౌడంపల్లి చెరువును నీటితో నిపిన చౌడంపల్లి చెరువును పరిశీలించడంతో పాటు, ఉదయ సముద్రం పంపు హౌస్ నుండి బ్రాహ్మణ



వెల్లెంల రిజర్వాయర్ లోకి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను సైతం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెంల ఎడమకాలువ డిస్ట్రిబ్యూటరీ నుండి వారం రోజుల్లో ఔరవాణి, అప్పాజీపేట,దోమలపల్లి చెరువులను నింపాలని అదేవిధంగా నీటిని కొనసాగిస్తూ కంచెన పల్లి చెరువు వరకు నీరు ఇవ్వాలని, నర్సింగ్ బట్ల చెరువులను సైతం నింపాలని చెప్పారు.అనంతరం అన్నపర్తి, బుద్దారం చర్లపల్లి భీమా సముద్రాన్ని లింక్ చైన్ ఉన్న చెరువులను నింపేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రంలో నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి,డిఈ విఠలేశ్వర్,ఏఈ నవీన్,నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కొండ లింగయ్య కు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన కొండ జానయ్య గౌడ్

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 11*



నకిరేకల్ మున్సిపాలిటీ 6 వ వార్డ్ చీమలగడ్డ కు చెందిన కొండ లింగయ్య గౌడ్ ( డ్రమ్ము) నిన్న రాత్రి వారి స్వగృహం లో అనారోగ్యం తో మరణించగా మంగళవారం ఉదయం చీమలగడ్డ లోని వారి ఇంటికి వెళ్ళి కొండ లింగయ్య గౌడ్ పార్థివదేహం పై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో సొసైటీ కమిటీ సభ్యులు కొండ యాదగిరి గౌడ్, కొండ శ్రీను గౌడ్,చౌగోని వెంకన్న గౌడ్, కొండ వెంకన్న గౌడ్ ( దడువాయి ), కొండ రాములు గౌడ్, కొండ వెంకన్న గౌడ్, కప్పల రవి గౌడ్, పలుస సైదులు గౌడ్, కొండ వెంకటేశ్వర్లు గౌడ్, కొండ అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుకళ్యాణానాకి సర్వం సిద్ధం

**వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**



**నార్కట్పల్లి,ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త** మండలంలోని గోపలాయిపల్లిలోని గోముఖ పర్వతంపై స్వయంభువుగా వెలిసి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీశ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం నార్కట్పల్లి వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా కొన సాగుతున్నాయి. హరిహర క్షేత్రం వేణుగోపాలస్వామి సన్నిధిలో నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా మంగళవారం చాత్మర, అంకు రార్పణ, హోమము, ధ్వజారోహణ (గరుడముద్ద), హోమము, భేరిపూజ, దేవతాహ్వానము, బలిహరణం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య దివ్యంగా నిర్వహించబడినవి.బ్రహ్మోత్సవాలలో ముఖ్యఘట్టమైన స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణోత్సవంశ్రీ క్రోధి నామ సంవత్సరం మాఘ శుద్ధ పౌర్ణమి ఫిబ్రవరి 12, బుధవారం ఉదయం 10 గంటలకు స్వామి వారి ఎదుర్కోళ్ళు,10.30 గంలకు శ్రీవారిజాల వేణుగోపాలస్వామి వారి తిరు కళ్యాణం తదుపరి తీర్థ ప్రసాద గోష్టి కావున భక్తులు కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి,కార్యనిర్వహణాధికారి అంబటి నాగిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్ఐ క్రాంతి కుమార్

**నార్కట్పల్లి ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త** క్రీడల ద్వారా శారీరిక ధృఢత్వం, క్రమశిక్షణ అలవడుతాయని నార్కట్పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం మిషన్ పరివర్తన్ లో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన "యువతేజం"కబడ్డీ పోటీల్లో గెలిచిన వారికి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన బహుమతులను అందజేసి మాట్లాడారు.యువత మత్తు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చు కోవాలనేది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ప్రతి ఒక్కరూ గ్రహించాలని యువతకు పిలుపునిచ్చారు.ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి సబ్ డివిజన్ స్థాయికి పంపడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.గెలిచిన విజేతలు ఎస్ఐ క్రాంతి కుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు కి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జవహర్ లాల్,హోం గార్డ్ యాదగిరి,వ్యాయామ ఉపాధ్యాయులు,వివిధ గ్రామాల కబడ్డీ జట్టు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణోత్సవానికి విచ్చేయనున్న కోమటిరెడ్డి

**నార్కట్పల్లి, ఫిబ్రవరి ॥ ప్రభాతవార్త** మండలంలోని గోపలాయిపల్లిలో హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు నిర్వహించనున్న స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడానికి రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టాలి

సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి ॥** ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు లెక్కింపు చూపెట్టి అర్జాల బావి వద్ద ఉన్న గోదాము తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, ఓట్ల లెక్కింపు చేపట్టాలని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు మరియు రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టే ఆర్జాల భావి వద్ద ఉన్న గోదామును తనిఖీ చేసి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్లతో సమీక్షించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టాలని, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ విషయంలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల సమస్య రాకుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి తాను మరోసారి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందని, ఈ లోగా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అన్ని వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలనకై వచ్చిన ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, ఇంచార్జి డిఆర్ఓ, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ లు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డీఎస్పీ శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్






*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 11*

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ, అటవీ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 10 వరకు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. సోమవారం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కాగా, నామినేషన్ల సమయం ముగిసిన తర్వాత మొత్తం (23 )మంది అభ్యర్థులు( 50) నామినేషన్ సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తుండు ఉపేందర్ నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్ ను తిరస్కరించారు. దీంతో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు నిలిచారు. నల్గొండ అదనపు కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి
దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,
దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

*కొండ మల్లె పల్లి ప్రబాత వార్త ఫిబ్రవరి11*

ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ.....ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాడత్య రమేష్, మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరము,మాజీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్, సత్యం, వడ్త్యా బాలు, లాలు నాయక్, వెంకటేష్, జంగిటి మల్లేష్, విశ్వనాధం, పరిపూర్ణ చారి,సైదులు, అంజి,సత్తి,తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్
జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జరగకుండా
చెక్ పోస్టులు ఏర్పాట్లు



**నల్గొండ ప్రతినిధి ప్రభాత వార్త ఫిబ్రవరి ॥** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వంగమర్తి ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవర్ జిల్లాలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన అక్రమ డంపింగ్ చేసిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అన్నారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ మండల పరిధిలోని ఇసుక రీచ్ లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా రూపేక్షించేది లేదని, అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఇసుక రవాణా చేయరాదని, ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 గాని సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శివరాం రెడ్డి శాలిగౌరవం సర్కిల్ సిఐ కొండల్ రెడ్డి ఎస్ఐ సైదులు సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్తమ ప్రతిభను కనబరిచిన మర్రి చెట్టు తండా వాసులు

*దేవరకొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా కేంద్రంలో డి ఆర్ డి ఏ, నాబార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మినీ సరస్ ఫెయిర్ 2025 మేళాలో మండలంలోని మర్రిచెట్టు తండా గ్రామ వాసులు సంతు శ్రీ సేవాలాల్ బంజారా హ్యాండ్ క్రాఫ్ట్స్ తరపున 7 రోజులపాటు స్టాల్స్ ను నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు డిఆర్ డి ఎ పిడి శేఖర్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, ఏజీఎం సత్యనారాయణ సర్టిఫికెట్ ను అందజేసినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా శీను నాయక్ మాట్లాడుతూ మా గ్రామ మహిళలతో చేతి అల్లికలతో తయారుచేసిన బంజారా వస్తువులను ఎగ్జిబిషన్ లో స్టాల్స్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ స్టాల్స్ లో బంజారా వస్తువులను కొనుగోలు చేయడానికి చాలామంది ఆసక్తి చూపడంతోపాటు ఆర్డర్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. బంజారా హస్తకళలను గుర్తించి సర్టిఫికెట్ ఇచ్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. స్టాల్స్ ఏర్పాటుకు సహకరించిన డిఆర్ డి ఏ పీడీ శేఖర్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్ , ఏపిఎం వడ్లమల్ల యాదయ్య, సిసి సత్యవతి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రవర్తన నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలి

## రిటర్నింగ్ అధికారులు కరదీపిక చదవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలు అమలుపరచకూడదని జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట జిల్లా నందు జడ్పిటిసి , ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు, ఎంపిడివోలకు, ఎంపివోలకు, నామినేషన్స్, స్క్రుటిని, ఉపసంహరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణ , గురించి అలాగే ఆరోలకు సంబంధించిన విధుల గురించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఎన్నికల నిర్వహణ తీరుతనులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.త ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వచించాలని, ఎన్నికల నిబంధన గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, రిటర్నింగ్ అధికారులు తప్పక కరదీపికను పూర్తిగా చదవాలని, అప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతారని కలెక్టర్ అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్ ని ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని



సూచించారు. సమయపాలన పక్కాగా పాటిస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాలని, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తుల తో పాటు "నోట" సింబల్ కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఆక్షేపణలకుతావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా మాస్టర్ ట్రైనింగ్ విప్పర్ల రమేష్ ఎన్నికల నిర్వహణ తీరికనులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జడ్పీ సీఈవో వివి అప్పారావు స్పెషల్ అధికారులు ఆరువోలు ఎంపిడివోలు, ఎంపీలు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం. అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల ఎదుర్కోళ్ల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాయగిరి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పురవీధుల గుండా ఊరేగిస్తూ రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలోని కొండపై కొలువు తీర్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గారు ఎన్నబోయిన ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, వార్డ్ మాజీ కౌన్సిలర్ నాయిని అరుణ పూర్ణ చందర్, మాజీ ఎంపీటీసీ పాల్య హనుమంతు నాయక్, అవస్తి రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ కళ్లెం బాల నరసింహా గౌడ్. మాజీ ఉపసర్పంచ్ మేకల బాల నరసింహ యాదవ్. బొజ్జ ఎల్లేష్, దాసరి శ్రీను,గడ్డమీద చంద్రయ్య, రాయగిరి భక్త భజన మండలి సభ్యులు పెదగాన్ శ్రీనివాస్ గౌడ్, బొజ్జ



నవీన్, భువనగిరి భిక్షపతి, సామల శ్రీరాములు స్వామీజీ. అవిశెట్టి మల్లేష్ యాదవ్, అర్చకులు సౌమ్యశ్రీ వెంకటాచర్యులు, సంపత్ కుమార్ ఆచార్యులు, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం సూపరిండెంట్ దిరవత్ రామారావ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండల పరిధిలోనిఎంపిటిసి స్థానాలైన ఐలాపురం, చిల్లాపురం, తుంగపాడ్, సామ్యగానితండా, జప్తివీ రప్పుగూడెం,వెంకటాద్రిపాలెం, చింతపల్లి, కొత్తగూడెం, లక్ష్మీపురం, గూడూరు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు నాయకులు కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకోవాలన్నారు.. సమస్యలను జిల్లా మంత్రులకు తెలిపి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించేలా కృషి



చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, మండల అధ్యక్షులు కాకునూరి బసవయ్యగౌడ్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఎస్‌కె జిందా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు రేయిన్‌బాబు, భూణావత్ శంకర్‌నాయక్, దండా ప్రభాకర్‌రెడ్డి, ధనావత్ భాస్కర్‌నాయక్, ఊట్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీన రసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫణిగిరి గట్టు సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళ వారం అంగరంగ వైభవంగా వంద లాదిమంది భక్తుల నడుమ ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని మంగళవాయిద్యాల నడుమ భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో పట్టణంలోని రామా లయం నుండి ఫణిగిరి పరికల రామ స్వామి గట్టు వద్దకు చేర్చా రు. ఈ సందర్భంగా ధ్వజారోహణం, సంతానార్థులకు గరుడముద్దను అందించే కార్య క్రమం నిర్వహించారు. రాత్రి విశ్వ క్సేన ఆరాధన, ఆలయ శుద్ధి అంకురార్పణ, ధ్వజారోహణం, దేవతామూర్తుల ఆహ్వాన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఈవో గుజ్జుల కొండా రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నడిపిస్తే కఠిన చర్యలు



బొమ్మలరామారం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో బెల్టు షాపులు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బుగ్గ శ్రీశైలం అన్నారు మంగళవారం తనిఖీలలో భాగంగా మండలంలోని జలాల్పూర్ గ్రామంలో గంగల నాగయ్య బెల్టు షాపు నిర్వహిస్తున్నారు సమాచారం రాగ తనిఖీ చేస్తే పది బీర్లు 23 కోటర్లు దొరికాయని 5600/ విలువగల మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు

# వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలి

## బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్ రెడ్డి.

మాడుగులపల్లి, ఫిబ్రవరి 11

మండల కేంద్రం లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలో, బ్యాంక్ లింకేజి ద్వారా లోన్లు తీసుకుని, లోన్లు కట్టని మహిళా సంఘాలు, వన్ టైమ్ సెటిల్మెంట్ కింద, 25 శాతం రికవరి చేస్తే మిగిలిన అప్పు మొత్తం మాఫీ అవుతుందని, మంగళవారం నాడు చెరువుపల్లి గ్రామంలో ఉన్న రెండు సంఘాలు (ఓటిఎస్) వన్ టైమ్ సెటిల్మెంట్ కు వచ్చాయని, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మాడుగులపల్లి శాఖ మేనేజర్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో ఉన్న వివిధ పొదుపు సంఘాల మహిళలు అందరు కుడా సక్రమంగా తమ, పొదుపులను చెల్లిస్తూ శ్రీనిధి పథకం ద్వారా ఋణాలు పొంది, మహిళలు సుస్థిర జీవనోపాది కి దారులులు వేసుకోవాలని, (ఏ పి ఎమ్) బాషపాక చంద్ర శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమం లో వారి వెంట, బ్యాంక్ ఫిల్డ్ ఆఫీసర్ బానుచందర్, సీసీ లు స్వాగత్ రావు, నాగయ్య, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ ఉమా మహేశ్వరీ, వి ఓ రాజేశ్వరి, వి ఓ ఏ లు, ఇందిరమ్మ, సంతోష, సోమయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# చిల్లాపురంలో రసవత్తంగా కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ అంజనేయస్వామి దేవస్థానంప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడా పోటీలు రామాలయ కబడ్డి అర్గనైజర్ కమిటిఅధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు మంగళవారం రెండవ రోజు ఫ్లడ్లైట్ల వెలుతురుతో రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడల్లో సుమారు 50 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుతుండడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలువాటిని అసక్తిగా తిలకిస్తున్నారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వాహకులు దాతలు మంత్రాల ప్రతాప్‌రెడ్డి, మోదాల చిన్న మల్లయ్య-పద్మ దంపతుల సహకారంతో క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా క్రీడా నిబంధనల మేరకు క్రీడా దుస్తులతోక్రీడలను నిర్వహిస్తున్నారు. ఈనెల 12 వరకు నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థిపంచమ, షష్టి బహుమతులు, నగదుతో పాటు మెమోంటోలను దాతల అర్థిక సహాయంతో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటి అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి మల్లికంటి రేణుబాబు,కబడ్డి నిర్వాహకులు కంచనపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి లక్ష్మినారాయణ, మోత్కూరు సైదాచారం, కమిటి సభ్యులు మల్లికంటి వెంకటేశ్వర్లు,అనుముల సతీష్, మోదాల బాలయ్య, నక్కల పెద రామలింగయ్య, రాయారపు రాంబాబు, బూరవత్తుల సైదులు, చిలిపిరెడ్డి లింగారెడ్డి,వెంకన్న, కరుణాకర్, శేఖర్, స్వరూప్, కిరణ్, మధు, కోటేష్‌తో పాటు మాజీ ఎఎంసి డైరెక్టర్ గందె రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై పోరాడుతా

## -ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ప్రైవేట్, ప్రభుత్వరంగ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి వరంగ ల్-ఖవ మ్మం-నల్లగొండఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారంస్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో భాగంగాప్రధానమైన సిపిఎస్ రద్దు, 317 జివోను సమీక్షించడం, మెరుగైన పిఅర్‌సి, పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కరువు భత్యం, 010 పద్దు కిందఉపాధ్యాయుల వేతనాలు ఇప్పించడం, యుజిపి నిబంధన మేరకు అధ్యాపకులందరికి పేస్కేల్ వర్తింపజేయడం తదితర సమస్యలపై సంఘటితంగా పోరాడుతానన్నారు. చట్టసభల్లో మీ పక్షాన పోరాడే ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు వివేకవంతులైన, విద్యావంతులైన ఉపాధ్యాయ,అధ్యాపక మిత్రులందరికి తమకు ప్రథమ ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలన్నారు. అయన వెంట జి.ఫంకజ్‌యాదవ్, అంబర్ల సత్యనారాయణ, పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, చేగొండి మురళీయాదవ్‌లున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా వైద్యారోగ్య శాఖా ధికారి శ్రీనివాస్.

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కి వచ్చే రోగులకు మేలుగైనా వైద్య సేవ ల ం దించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి నిల్వల,పంపిణీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వైద్యారోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతను పాటిస్తు పర్యావరణ పరిరక్షణతో పాటు మెరుగైన పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలను వివరించి, ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు నమ్మకం కలిగించేలా అవసరమైన చర్యలు చేపట్టి బయట రోగుల సంఖ్య పెంచడం తో పాటు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. మాతా, శిశు మరణాలను తగ్గించటం తోపాటు గర్భిణీలకు,బాలింతలకు సరైన సమయంలో వ్యాధి నిరోధక ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు అందజేయాలన్నారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించి రోగ నిర్ధారణ తో పాటు, ఉచిత మందులు పంపిణీ చేయాలన్నారు. కుక్క, పాము కాటు మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట దేవరకొండ, మిర్యాలగూడ ఉప వైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ కేస రవి, డాక్టర్ గీతావాణి, వైద్యాధికారులు డాక్టర్ రమావత శంకర్, ప్రియాంక, రమావత్ శిరీష మాతంగి వెంకటయ్య, ఆ సిబ్బంది హైమావతి, గోపాల్ రెడ్డి, నళి నీకాంత్, కిషోర్, కీరి భాయి, నాగలక్ష్మి, తదితరులున్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా ఎన్‌ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్‌గౌడ్‌లు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వ్యత్తిగత క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎన్‌ఎస్‌యుఐ మండల కమిటీ సమావేశం పోతగాని శివ ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం పాటుపడిన కార్యకర్తలకు, నాయకులకు సముచిత ప్రాధాన్యత లబిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బాల్క్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కంచరకుంట్ల రాంరెడ్డి, మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, దొడ్డి శివశంకర్,యానాల నరేందర్‌రెడ్డి, డాకోజు అజయ్, మధు, శివ, శ్రీధర్, ముజహిద్, గోపి, ప్రశాంత్, శ్రీశాంత్, హరిప్రసాద్ తదితరులున్నారు.

మిర్యాలగూడ

వార్త

# సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ఈనెల 15న మిర్యాలగూడలో జరిగే సంత్‌సేవలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బంజారా సంఘ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ జయంతి వేడుకలకు బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోరారు. ప్రభుత్వం జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తుందని,అందుకు అవసరమైన నిధులను మంజూరు చేసిందని తెలిపారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం నుండి క్యాంపులోని బంజారా భవన్ వరకు జరిగే ర్యాలీకి బంజారాలు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం బంజారాల అచారాలకు అనుగుణంగామహా భోగ్ బండారో కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎంఇఓలు బాలాజీనాయక్, బాలునాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్రకన్వీనర్ మాలోత్ దశరథనాయక్, తిరుపతి, భాష్యానాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలి

## బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్ రెడ్డి.

మాడుగులపల్లి, ఫిబ్రవరి 11



మండల కేంద్రం లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలో, బ్యాంక్ లింకేజి ద్వారా లోన్లు తీసుకుని, లోన్లు కట్టని మహిళా సంఘాలు, వన్ టైమ్ సెటిల్మెంట్ కింద, 25 శాతం రికవరి చేస్తే మిగిలిన అప్పు మొత్తం మాఫీ అవుతుందని, మంగళవారం నాడు చెరువుపల్లి గ్రామంలో ఉన్న రెండు సంఘాలు (ఓటీఎస్) వన్ టైమ్ సెటిల్మెంట్ కు వచ్చాయని, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మాడుగులపల్లి శాఖ మేనేజర్ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో ఉన్న వివిధ పొదుపు సంఘాల మహిళలు అందరు కుడా సక్రమంగా తమ, పొదుపులను చెల్లిస్తూ శ్రీనిధి పథకం ద్వారా ఋణాలు పొంది, మహిళలు సుస్థిర జీవనోపాది కి దారులులు వేసుకోవాలని, (ఏ పి ఎమ్) బాషపాక చంద్ర శేఖర్ సూచించారు. ఈ కార్యక్రమం లో వారి వెంట, బ్యాంక్ ఫిల్డ్ ఆఫిసర్ బానుచందర్, సీసీ లు స్వాగత్ రావు, నాగయ్య, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ ఉమా మహేశ్వరీ, వి ఓ రాజేశ్వరి, వి ఓ ఏ లు, ఇందిరమ్మ, సంతోష, సోమయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను బే ఖాతరు చేస్తున్న టోల్ గేటు

## యాజమాన్యం పై అధికారులు చర్యలు తీసుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు బేఖాతరు చేస్తున్న చిల్లేపల్లి టోల్గే ట్ యాజమా న్యంపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చే పట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గం లో ని నేరేడుచర్ల సిపిఐ బృందం హుజూర్ నగర్ ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీవో శ్రీనివాసులు కు వినతి పత్రం ఇచ్చి అనంతరం ఆయన మాట్లా డుతూ గత నిబంధనల ప్రకారం సంబంధిత కాంట్రాక్టర్ వ్యవహరించాలని 20 కిలో మీటర్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను లోకల్ యూనిట్ గా పరిగణించి వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిం చాలని కోరారు. టోల్ గేట్ లో పనిచేసే సిబ్బందిగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించా లనే నిబంధనలు ఉన్న నిర్ల క్ష్యంగా విష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్న యాజమాన్యం పై అధికారులు తక్షణ చర్యలు తీసుకొని స్థానికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో గత మూడు రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నా లు



ఇతరత్రా రూపాల్లో న్యాయ మైన డిమాండ్ల కొరకు ఉద్యమం చేసినప్పటికీ టోల్ గేట్ యా జమాన్యంలో ఎలాంటి చలనం లేకపోవడం పట్ల ఆగ్రహం వ్య క్తం చేశారు. ఇప్పటి కైనా టోల్గేట్ యాజమాన్యం, కాంట్రా క్టర్ స్పందించకపోతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర సన ఉద్యమాన్ని మరింత ఉధృ తం చేస్తామని, అవసర మైతే నిరాహార దీక్షలకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు కంబాల శ్రీనివాస్ నేరేడు చర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐ ఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

*మఠంపల్లి. ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

2030 వ సంవత్సరం లోపు క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని మండల వైద్యాధికారి సుధాకర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెదవీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమము లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే 100 రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030వరకు క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి అనుమానిత వ్యక్తికి ముందస్తుగా తెమడ పరీక్షలు చేయించుకోవాలని కోరారు ఇంతకుముందు చికిత్స చేయించుకున్న వారి కుటుంబీకులు, షుగర్ వ్యాది గ్రస్తులు, వ్యాది నిరోధక



శక్తి తక్కువగా ఉన్నవారు, పొగ త్రాగడం అలవాటు ఉన్నవారు, కార్పెంటర్ పని చేసేవారు విధిగా ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో 88 మందికి తెమడ పరీక్షలు, శ్రీ క్ష్వి పరీక్షలు మరియు క్షయ వ్యాధి నిర్ధారణ ఇంజెక్షన్ పరీక్షలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :*

త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీ శ్వరుల స్వామి రచించినటు వంటి త్రైత సిద్ధాంత భగవద్గీత అలాగే అనుబంధ గ్రంథముల ను మాఘ మాసం ప్రత్యేకత ని పురస్కరించుకుని మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని పాత యాదవ బజార్ లో ఇంటింటికి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాఘమాసం కృష్ణపక్ష చతుర్దశి తిథి ని మహా శివరాత్రి గా నిర్ణ యించారని, పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవస రం లేని నిరాకార పరమా త్మను ఈశ్వర లింగంగా చూపిం చారని భక్తులకు తెలియజేశారు. అలాగే మాఘ పూర్ణిమ భగవం తుని జన్మను తెలియజేస్తుంది అని వివరిస్తూ సాకార భగవం తుడికి గర్భగుడి ఉంటుందని సప్త నాడీ కేంద్రాలు గోపురం లోని 7 ద్వారాలుగా ఉన్నవని రథ సప్త మి పండుగ తెలియచేస్తుంద న్నారు. దేవాలయములు సగుణో పాసన, నిర్గుణోపాసన వ్యత్యా సాలను తెలియపరుస్తాయని అన్నారు.



అందుకే మాఘమా సంలో సగుణ, నిర్గుణ పూజల విశేషత తెలుసుకోవడం వలన ధర్మము లేవో అధర్మము లేవో తెలుసు కోగలిగే విచక్షణ తెలు స్తుందన్నారు. రథసప్తమి మానవ దేహం లోని సప్త నాడీ కేంద్రాల విధానంనకు సూచన అని వివ రించారు. ఈ కార్యక్రమంలో త్రై త సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ హు జూర్ నగర్ ప్రాంత కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు బుడ్డా వీరన్న, జాస్తి శివరామ కృష్ణ ముత్తవరపు శైలజ, వంగాల మహేష్, విజయ, ధైద శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# సోమవరంలో పూడ్చిన శవానికి శవ పరీక్షలు

## .తల్లి మరణం పట్ల తండ్రిపై తనయుడి ఫిర్యాదు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

తన తల్లి మరణం వెనుక తన తండ్రి పై అనుమానం ఉందని పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితునిపై చర్యలు తీసుకోవాలని ఆలస్యంగా అందిన ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల మండలంలో పూడ్చివేసిన శవాన్ని వెలికి తీసి శవ పరీక్షలు నిర్వహించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నేరేడుచర్ల మండలం సోమారం గ్రామానికి చెందిన పెద్దపంగు అమృతం ఆయన సతీమణి కనకమ్మలు ఇరువురు ఉద్యోగరీత్యా మేళ్లచెరువు మండలం మై హోమ్ సిమెంట్ కర్మాగార క్వార్టర్స్ లో నివసిస్తున్నారు. అమృతం మై హోమ్ సిమెంట్ కర్మాగారంలో మెకానికల్ ఇంజనీరింగ్ గా పనిచేస్తున్నారు. కనకమ్మ కోదాడ ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా పని చేస్తుంది. ఇరువురు కాపురంలో తరచూ గొడవలు పడుతున్నారని కుటుంబంలో సఖ్యత లేదని తెలిపారు. ఈ క్రమంలో జనవరి 21న భర్త గృహంలో లేని సమయంలో భార్య కనకమ్మ మృతి చెందిందని భర్త అమృతం అంత్యక్రియల నిమిత్తం సొంత గ్రామమైన సోమారం కు తీసుకువచ్చి కుటుంబ సభ్యుల సమక్షంలో దహన సంస్కారాలు పూర్తి చేశారు. వీరికి ఇరువురు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు సందీప్ కుమార్ తన తల్లి మరణం పై సందేహాలు ఉన్నట్లు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్లో ఆలస్యంగా ఈనెల 10న ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు చేపట్టిన విచారణలో భాగంగా కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి , మేళ్లచెరువు ఇన్చార్జి ఎస్ఐ అంతిరెడ్డి, మేళ్లచెరువు తహసిల్దార్ జ్యోతి, హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తో నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామానికి వచ్చి శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.



## హుజూర్ నగర్ వార్త

# జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రమాదేవి



*నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్ల కు చెందిన నక్క రమాదేవి నియామకం కాగ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నక్క రమాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభ్నుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు పేద మహిళలకు అందేలా కృషి చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాష్ మాజీ వైస్ చైర్మన్ అలకసరిత కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

# బస్ చార్జీల పెంపు సామాన్యుడు పై పెను భారం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నేరేడుచర్ల మిర్యాలగూడ మధ్యన కేవలం 14 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి పల్లె వెలుగు బస్సు టికెట్ 40 రూపాయలు వసూలు చేయడం సామాన్యుడికి పెనుబారమని నేరేడుచర్ల బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు, ఆయనమంగళవారం నేరేడుచర్ల లో మాట్లాడుతూ నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరం ఉన్న కోదాడకు 40 రూపాయల టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ కు కేవలం 14 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అనాలోచిత నిర్ణయంతో 40 రూపాయలు టికెట్ వసూలు చేస్తూ సాధారణ మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందని ఆరోపించారు, గతంలో మూసి పై వంతెన నిర్మించిన సమయాన టోల్ గేట్ ఏర్పాటు చేసి పది రూపాయలు అదనంగా వసూలు చేశారని దాని కాలపరిమితి అయిపోయినదని నేడు రోడ్డు విస్తరణలో అదే ప్రదేశం లోమరో టోల్ గేట్ ఏర్పాటు చేశారని అప్పటి నుండి అదనంగా వసూలు చేస్తున్న ఆ పది రూపాయలే ఇప్పుడు వీరు తీసుకుంటే సరిపోయేది అని మరో 10 రూపాయలు వడ్డించడంతో ప్రజలకు మోయలేని భారం ఏర్పడిందని ప్రభుత్వము సంబంధిత అధికారులు పరిశీలించి పది రూపాయలు ధర తగ్గించాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో మాదిరిగా టోల్ గేట్ కు 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజల వాహనాలకు ఎటువంటి టోల్ రుసుము వసూలు చేయకూడదని అన్నారు. పెంచిన బస్ చార్జీలు తగ్గించాలని స్థానికుల వాహనాలకు టోల్ రుసుము నిలిపివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# నిర్మాణాత్మకమైన విమర్శలు చేయండి

## .భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త :*

నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి కానీ పనికట్టుకొని పనికిమాలిన విమర్శలు చేయడం మానుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నేతలకు ఇతవు పలికారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్ర ఆర్థిక స్థితిని పనికిరాకుండా చేసి, అభివృద్ధి పరిచ చాతగాని సన్నాసులు ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహోపేతమైన నిర్ణయం తీసుకొని 30 రకాలుగా సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సబ్బండ వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 14 నెలలకే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కులగనన, ఎస్సీ వర్గీకరణచేసి యావత్ భారతదేశం తెలంగాణ రాష్ట్రం వైపు చూసే విధంగా చేశారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతన్నల గుండెల్లో నిలిచారని అన్నారు. అభివృద్ధి గిట్టని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి పనికిమాలిన పనులు మానుకొని అభివృద్ధికి సహకరించాలని సూచించారు. భువనగిరి నియోజకవర్గ సాగునీటి కాలువలు అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో 500 కోట్లు మంజూరు చేయించానని, మూసి పరివాహక ప్రాంత ప్రజల బాగు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగం గ్రామంలో మూసీ ప్రక్షాళన కోసం పాదయాత్ర చేసి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారని అన్నారు. భీమ లింగేశ్వర



స్వామి అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు, మూసి పై బ్రిడ్జికి 37 కోట్ల రూపాయలు మంజూరు చేశాడని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కేవలం 14 నెలలనే 700 కోట్లు మంజూరు చేయించానని అన్నారు. నియోజకవర్గంలో మట్టి రోడ్లు లేకుండా నిర్మాణాలు చేపడతానని సింగిల్ రోడ్డను డబుల్ రోడ్డు గా విస్తరింప చేస్తానని అన్నారు. విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంచి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి చేస్తున్న కష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం. సత్తిరెడ్డి, కంకల.కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, నాయకులు నూతి. రమేష్, బత్తిని. లింగయ్య, సహదేవ్, తుమ్మల. యుగంధర్ రెడ్డి, బోళ్ళ. శ్రీనివాస్, చిట్టెడి. జనార్దన్ రెడ్డి, గరిసె. రవి, జంగారెడ్డి, పాశం. స్వామి, పల్లెర్ల. రాజు, కాసుల. వెంకన్న, కొండూరు. భాస్కర్, సాయి, పాలకూర్ల. వెంకటేశం, పబ్బు. సురేందర్, రాపోలు. శ్రీనివాస్,పర్వతం. నరసింహ, మొటే.అంజయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

*రామన్నపేట , ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త*

మండలంలోని ఉత్తటూరు గ్రామంలో గొర్ల నరేష్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఉత్తటూరు గ్రామం విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా బషీర్, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ గా మేడి మల్లేష్ నిలిచారు. విజేతలకు గొర్ల నరసింహ మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జట్టి బాలమల్లయ్య, కోళ్ల స్వామి, పోతుల మచ్చ గిరి, పొనుగోటి కిషన్ రావు, గడ్డమీది రాంబాబు, పట్టేడా ప్రవీణ్, మంద నిఖిల్, బైరబోయిన గోపాలకృష్ణ, ఉయ్యాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి లో రాణిస్తున్న కుమారి మేఘన

*బీబీనగర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త:*



కూచిపూడి నృత్యంలో కుమారి మేఘన అద్భుతమైన ప్రదర్శన చేసి అందరినీ అలరించింది. మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన గోరుకంటి వెంకటేష్ మీనా ల కూతురు కుమారి మేఘన రవీంద్ర భారతి ఆడిటోరియంలో కూచిపూడి రంగప్రవేశం కార్యక్రమంలో భాగంగా అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చి పలువురు ప్రముఖుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా కుమారి మేఘనను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. మారుమూల గ్రామం నకు చెందిన కుమారి మేఘన కూచిపూడి ప్రదర్శన ఇచ్చి అందరి ప్రశంసలు పొందడం పట్ల మేఘన తల్లిదండ్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాగిరు చంద్రమోళి గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధి గారి బస్వయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్ రెడ్డి, ఎర్రబోతు శ్రీనివాస్, ఆల్వ రామకృష్ణారెడ్డి, వాకిటి బస్వా రెడ్డి, ఆల్వ మహిపాల్ రెడ్డి, బుర్రి బాలచందర్ గౌడ్, తంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఆలేటి బలరాం బంగారయ్య తదితరులు ఉన్నారు

# గురుకుల పాఠశాలలో పారిశుధ్య పనులు

*రామన్నపేట, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త*

మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో పారిశుధ్య పనులు ఎంపీడీఓ భూక్యా యాకూబ్ నాయక్,తహసిల్దార్ లాల్ బహదూర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీలో పాఠశాలలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో విద్యార్థులకు వివిధ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, కోతుల బెడద తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో ఎంపీడీఓ భూక్యా యాకుబ్ నాయక్, పంచాయత్ రాజ్ ఏఈ గాలయ్యను వెంటనే గురుకులంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, చుట్టూ సోలార్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఎంపీడీఓ గ్రామపంచాయతీలకు చెందిన పారిశుద్ధ కార్మికులతో పాఠశాల ఆవరణలో



అపరిశుభ్రతను తొలగించి, బాత్రూంపైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులలోని అపరిశుభ్రతను తొలగించి పారిశుద్యన్ని మెరుగుపరిచారు. విద్యార్థులకు కోతుల బెడద విపరీతంగా ఉండడంతో గురుకులం పాఠశాల చుట్టూ సోలార్ సిస్టం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త:*

అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజ కాశీనాథ్ దిన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మహోన్నతుడు పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయుడు అన్నారు. ప్రభుత్వం యొక్క ఫలాలు చిట్ట చివరి వ్యక్తి వరకు చేరాలని ప్రస్తావించిన వ్యక్తి దీన్ దయాల్ అన్నారు. అధికారం ఏ ఒక్కరి చేతిలో బందీ కాకూడదని జిల్లా స్థాయిలో,పంచాయతీ స్థాయిలో కొన్ని అధికారాలు ఉండాలని అధికార వికేంద్రీకరణను కోరుకున్న వ్యక్తి అని,అలాంటి ఉన్నతమైన వారి సిద్ధాంతాలను భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాలుగా మలుచుకొని



సాగుతుందన్నారు. అందుకే నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం యొక్క అభివృద్ధి ఫలాలను నేరుగా ప్రజలకే చేర వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా స్కోప్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ, భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య, రాగటి మచ్చ గిరి, బీజేవైఎం బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*బీబీనగర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త:*

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్, జిట్టా యశ్వంత్ రెడ్డి, కుమార్ యాదవ్ యాస మహేందర్ రెడ్డి, వెంకట్ నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు



# రంగరాజన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**దేవరకొండ నరసింహ చారి**

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త*

:చిలుకురు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి చేసిన ఘటనను ఖండిస్తూ జిల్లా సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామరాజ్యం పేరుతో వీరరాఘవరెడ్డి సంస్థ ను ఏర్పాటు చేసి ఆ సంస్థ పేరుతో చాలా మంది ని బెదిరింపులకు గురి చేస్తూ అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అదే క్రమంలో రంగరాజన్ పై కిరాతకంగా భౌతిక దాడులు చేశారని, అటువంటి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ లు అవసరమైతే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నూతన చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ, ఉత్సవ సమితి అధ్యక్షులు రత్న పురం శ్రీశైలం, సోమేశ్వరాలయం చైర్మెన్ కొల్లూరి రాజు, మాజీ చైర్మెన్ తాడెం రాజశేఖర్,మచ్చ నర్సింహ గౌడ్, సత్యనారాయణ చారి, భీష్మ పంతులు,మనీ పంతులు, కాలేర్ లక్ష్మణ్, శివ,మురళి,అశోక్ గౌడ్, అయిలయ్య,ఆంజనేయులు చారి, రాజు,ప్రేమ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమం అని అన్నారు.ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓ టి పి ని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని, డబ్బులు చెల్లించ్చేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని,తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని,ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని ఈ సందర్భంగా సూచించారు.



సైబర్ నేరాల వళ్ళ ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రి నెంబర్ 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్ టిడెంట్లు శ్రీనివాస రాజు , పద్మారావు, యల్ డి యం బాపూజీ, ఈ డి యం గఫార్, ఎన్ఐసి సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర పనుల పరిశీలన

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

తెలంగాణ రాష్టం లోనే 2వఅతిపెద్ద జాతరఆయినశ్రీ.లింగ మంతుల స్వామి (పెద్దగట్టు) జాతర సందర్భంగాదురాజ్ పల్లి నందు గుట్ట క్రింద పురపాలక సంఘము,సూర్యాపేట ఆధ్వరంలో రూ167.30 లక్షల వేయంతో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ బోల్ల శ్రీనివాస్ అన్నారు, మంగళ వారం గుట్ట ప్రాంతంలో జరుగు చున్న జంగిల్ క్లియరెన్స్, బారికేడింగ్,లైటింగ్,బాత్రుమ్స్ రిపేర్లు,కోనేరు పెయింటింగ్ రిపేర్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు,రోడ్ల పై గుంతలుపూడ్చుట,ప్యాచ్ వర్క్స్ పనులను పరిశీలించి నాణ్యత తో పనులను చేసి త్వరత గతిన పూర్తి చేయాలి అని కాంట్రాక్టర్ లను ఆదేశించారు.బాతురూమ్స్ వొద్ద మరియు నీటి సంపుల వొద్ద నీరు రోడ్ల మీదకు నీరు రాకుండా సంపులు ఎత్తు పెంచాలి అని మురికి నీరు వెళ్ళుటకు పైపు లైన్స్ల వేయాలి అని ఇంజనీర్లను ఆదేశించారు.. పనులను



ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి జాతరకు వొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి అన్నారు.. గుట్ట చుట్టూ పారిశుధ్య నిర్వహణ చేప్పట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యం.కిరణ్,డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఏ.ఇ తిరుమలయ్య, రాజిరెడ్డి, జూనియర్ అస్సిటెంట్లుయండి.గౌసుద్దీన్,ఎస్ .ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ కుమార్ , హెల్త్ అస్సిటెంట్ సురేష్, శివప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## జాల్ తండాలోని ఎస్సారెస్పీ కాల్వకు మరవత్తులు.

*.నూతనకల్.. ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



..మండల పరిధిలోని జాల్ తండా గ్రామపంచాయతీలోని ఎస్సారెస్పీ 19 ఎల్ కాలువకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మత్తులు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్,రాజు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు కొరివి గంగయ్య యాదవ్,దేవరకొండ సాయి, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు మంగ్యా నాయక్,నీమా,వీరన్న, గుగులోతు రవి,కీమా, బాల్ సింగ్, దామోదర్ నాయక్,సదార్ నాయక్, మదార్ నాయక్, మహేష్,వీరన్న,లింగప్ప నాయక్, మాన్సింగ్, లక్ష్మ,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటన

*మోతె.. ఫిబ్రవరి 11 ప్రభాతవార్త..*

మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి మంగళవారం ఓటర్ జాబితాను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆంజనేయులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12, 13 వ తారీకులలో ఓటర్ జాబితాకు సంబంధించి అభ్యంతరాలు ఫిర్యాదులను , తెలియజేయాలని 15 వ తేదీన తుది జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు,తదితరులు, పాల్గొన్నారు



## సమయపాలన పాటించాలి

*..జిల్లా వైద్యాధికారి కోటాచలం*

*మోతె.. ఫిబ్రవరి 11 ప్రభాత వార్త..*



. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య అధికారి కోటాచలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని పలు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.జయ మనోహరి, ఎమ్ హెచ్ ఎన్ డాక్టర్. అనిత రాణి, ఎన్టీఈపి డాక్టర్. నాజియా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణి, ఎం ఎల్ హెచ్ పి లు ,స్టాప్ నర్సులు, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## సత్తెమ్మ కు నివాళి అర్పించిన మేడ్చల్ ఎమ్మెల్యే

*..తుంగతుర్తి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారం గ్రామలో ఇటీవల అనారోగ్యానికి గురై చనిపోయిన రేగటి శివకుమార్ తల్లి రేగటి సత్తెమ్మ కుటుంబ సభ్యులను మంగళవారం మేడ్చల్ ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ మేరకు ఆమె దశదినకర్మకు హాజరయ్యి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్.. గ్రామ నాయకులు పులుసు ఉప్పలయ్య. అకారపు భాస్కర్. కొల్లూరి మహేందర్. డీలర్ ఉప్పలయ్య. డీలర్ వెంకన్న.. రెగటి ఎల్లయ్య. ఉప్పుల ఎల్లయ్య.. తదితరులు ఉన్నారు



# సూర్యాపేట వార్త

## తిరుమలగిరి మండలంలో అక్రమ ఇసుక రవాణా

*తిరుమలగిరి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల అనంతరం గ్రామాల బిక్కిరివాక నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెవెన్యూ అధికారులు పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక మన విధానం అని ప్రత్యేక నిబంధనలతో చట్టం తీసుకొచ్చినప్పటికీ పక్కా మండలాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా మన ఇసుక మన విధానం నడుస్తున్నప్పటికీ తిరుమలగిరి మండలంలో నిమ్మకు నీరు ఎత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ఇక్కడ ప్రజల అంటున్నారు పర్మిషన్ తీసుకుని పగలు సమయాలలో నడవవలసిన ఇసుక రాత్రి సమయాలలో నడవడం ఏంటని గ్రామాలలో చర్చగా మారింది అనంతరం బిక్కేరు వాగు నుండి మూడు నాలుగు దొంగదారులు ఏర్పాటు చేసుకుని అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని ఈ అక్రమ ఇసుక రవాణా దారులను అరికట్టాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు కొన్ని సందర్భాలలో రాత్రి సమయాల్లో అనంతరం గ్రామ ప్రజలు నిద్ర లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ట్రాక్టర్ డ్రైవర్లు. ఏవి స్పీడు వెళ్లడంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఈ గ్రామాల ప్రజలు చెప్తున్నారు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని పోలీసు వారికి 100కు ఫోను చేసి సమాచారమిస్తే రాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణా చేసే వారికి పోలీసు వారు సమాచారాన్ని ఇచ్చి అలర్ట్ చేస్తున్నారని ఇలాంటి పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి గ్రామ ప్రజలు పోలీసు జిల్లా ఎస్పీని కోరుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎట్టి పరిస్థితుల్లో అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం తిరుమలగిరి పోలీసులు రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతూ వారి పక్షాన నిలబడుతూ ఇష్టం వచ్చినట్టు పర్మిషన్ ఇస్తూ రాత్రి సమయాలలో కూడా ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు ఇలాంటి అక్రమ ఇసుక రవాణా దారులపై చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న పోలీసు వారిపై రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి గ్రామ ప్రజలు కోరుతున్నారు

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత.

*నూతనకల్.. ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.*



.అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్ష ప్యాడ్లను, పెన్నులను,పెన్సిళ్లను,స్కేల్లను నూతనకల్ మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి ల సహకారంతో మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని, మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మూడ్ మోహన్ నాయక్,మరికంటి అశోక్,వినోద్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనాలకు, శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉంది

**: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనాలకు, శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగినటువంటి పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేటట్టు పార్లమెంట్‌లో సవరణ చేయాలన్నారు. రూ.యాభై లక్షల 56 వేల కోట్లు వడ్డీకే పోతుందన్నారు. కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చేందుకు సుమారు ఏడు కోట్లు వారికే దారాదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. శ్రామిక ప్రజల కోసం నిర్దిష్టమైన ప్రతిపాదనల లేదన్నారు. దేశ వ్యాప్తంగా 30 కోట్లకు పైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేవలం రూ.85 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. దేశంలో 50 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు.. రానున్న బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసే పథకాలకు నిధులు కేటాయింపులు చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన సిపిఎం నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన విధంగా బిసిలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు..




రాముడు, రామరాజ్యం పేరు మీద జరిగిన ఇలాంటి దౌర్జన్యాలు, దాడులకు ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ ప్రతి వ్యతిరేకమన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన ఏడాదికి నిరుద్యోగ్యులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలు చేయడం లేదన్నారు. కాగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన సందర్భంగా జాన్ వెస్లీకి సిపిఎం నాయకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార్; మాటూరి బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాసచారి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండి.పాషా, రాగీరు కిష్టయ్య, బండారు నర్సింహ, అవ్వారి రామేశ్వరీ, గడ్డం వెంకటేశం, మద్దెల రాజయ్య, దోడ యాదిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మల్లేపల్లి లలిత, సిర్పంగి స్వామి తదితరులున్నారు.




## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



రాష్ట్రీయ స్వయం సేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన ఐలయ్య, రూరల్ అధ్యక్షులు కె.అశోక్, దూడల భిక్షం, రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్య, పోలోజు శ్రీధర్‌బాబు, రిక్కల సుధాకర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఉబ్బు భిక్షపతి, కట్ట కృష్ణ, ఉప్పు ఆంజనేయులు, భాస్కర్, వనం ధనుంజయ్య, కడవేరు పాండు, పబ్బు వంశీ, లగ్గోని పాండు, శ్రీధర్, ధనుంజయ్య, సుదర్శన్, శ్రీశైలం తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



మున్సిపల్ కేంద్రంలో ఈనెల 9వ తేదీన జై వి కాలనీ ఎదురుగా అతివేగంతో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో జెట్ల రాము, దేవేందర్ తీవ్ర గాయాలతో గాంధీ ఆస్పత్రికి చేర్పగా మంగళవారం చికిత్స పొంద ుతూ గ్రామం జరిగింది రాము మృతి చెందాడు, ఈ మేరకు స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలియజేశారు.

## పంటల సాగుపై సర్వే

*నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

పంటల సాగుకు సంబంధించి వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్నారు. యాసంగిలో సాగుచేసిన పంటల వివరాలు డిజిటల్ సర్వే చేస్తున్నారు. రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే చేస్తున్నారు. ఒక్కొక్క వ్యవసాయ విస్తరణ అధికారికి రెండు వేల ఎకరాల చొప్పున సర్వే చేయాలని అధికారులు నిర్ణయించారు. సర్వే వివరాలను ప్రత్యేక యాప్ లో రూపొందిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో జరిగే నష్టాన్ని అంచనా వేయడానికి ప్రస్తుతం సర్వే దోహదపడుతుంది. సాగు సామర్థ్యాన్ని పెంచేందుకు తోడ్పడుతుంది. గ్రామాల్లో సర్వే నంబర్ల వారిగా పంటల సాగు వివరాలు తెలుస్తాయి. జిల్లాలో 4.82 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏఈవోలు క్షేత్రస్థాయికి వెళ్లి భూముల సర్వే నంబర్ల ఉప నంబర్ల వారిగా పంటలను చిత్రీకరిస్తూ యాప్ లో నమోదు చేస్తున్నారు. సర్వే మాత్రం పకడ్బందీగా జరుగుతుంది. వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్తున్న నేపధ్యంలో పంటల వివరాలను లెక్క ప్రకారం నమోదు చేస్తున్నారు. పంటల వివరాలను ట్యాబ్ లో నమోదు చేసి ఫీల్డ్ నుండే ఆన్లైన్ ఫోటోలు తీసి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపిస్తున్నారు. సకాలంలో సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చెయాలి

*కోదాడ టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాత వార్త.*

ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేసారు. ఆ పార్టీ ఆధ్వర్యం లో ఈ నెల 14 న నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ కార్యాలయంలో మంగళవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే 100 రోజులలో ఆరు పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి తన హామీలను అమలు చేయలేదన్నారు. 14 నెలలు కావస్తున్న కేవలం ఉచిత బసు ప్రయాణం మాత్రమే కల్పించి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. మిగిలిన ఏ హామీలను అమలుచే యకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న మాటలకు చేతలకు పొంతనలేని విధంగా ఉన్నాయని ఏ ద్దేవా చేశారు. ప్రభుత్వం వెంటనే ఆరు పథకాలను అమలు చేయాలనీ ప్రజల పక్షాన నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అరుణదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి నాయకులు కామళ్ళ నవీన్, నరసిహారావు, శ్రీను, అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రేమించడం లేదని యువతిపై హత్యాయత్నం

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :*

ప్రేమించడం లేదని ఒక యువతిపై అత్యాయత్నం చేసిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. హుజూర్ నగర్ ఎస్సై బి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా మోటమర్రి గ్రామా నికి చెందిన 23 సం.రాల యువ తి గత మూడు నెలల క్రిందట హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్ లో గల దీపెన్ ఏఐ ఆఫీస్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుందని తెలిపారు. అయితే గతంలో ఆమెతో పరిచ యం ఉన్న అదే గ్రామనికే చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే యువకుడు సోమవారం మధ్యా హ్నం 230 గంటల సమయంలో బాధితురాలికి ఫోన్ చేసి మాట్లా డాలి రమ్మని కోరగా ఆమె బయ టకు రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదు అని ఆమెతో కొద్దిసేపు గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ లో ఉన్న పెట్రోల్ ఆమెపై చల్లి చంప దానికి ప్రయత్నించినాడని తెలి పారు. ఈ విషయంలో బాధితు రాలు పిర్యాధు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## భోజనం విరామ సమయంలో ఎల్ఐసి ఉద్యోగుల ఆందోళన

*దేవరకొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఈఏ) ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం దేవరకొండ బ్రాంచ్ యందు ఐసీఈయు దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.బి.నరేందర్, ఐ.లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ యల్ఐసిలో క్లాస్ 3, 4 నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఎఐఐఈఏకు గుర్తింపును ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం బీమా ప్రీమియంపై జి.యస్.టి.ని తక్షణమే రద్దు చేయాలన్నారు. కొత్త లేబర్ కోడ్ లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరికి 1995 పెన్షన్ స్కీమ్ ను అందరికీ వర్తింపజేయాలన్నారు. అదేవిధంగా ఈ నెల 20న జరిగే ఒన్ అవర్ స్ట్రైక్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ యస్.రాముచౌహాన్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయు దేవరకొండ బ్రాంచ్ నాయకులు వి.శ్రీనివాస్, సి.హెచ్.పరమేశం, యం.డి.అప్సర్ ఖాన్, జి.శేఖర్, పొరకల సైదులు, జె.ఆంజనేయులు, యన్.రామకృష్ణ, డి.విజయ్ కుమార్ గౌడ్, పి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన మాజి ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన ఈదునూరి లక్ష్మారెడ్డి అనారోగ్యంతో మరణించారు.నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.

## ఎస్ఐ లక్ష్మయ్య మల్టీ జోన్ ఐజి ఆఫీస్‌కు ఎటాచ్

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం.లక్ష్మయ్య విధుల నిర్లక్ష్యం, పలు అవినీతి ఆరోపణలతో మల్టీ జోన్ ఐజి ఆఫీస్‌కు ఎటాచ్ చేస్తూ బదిలీ చేశారు. చౌటుప్పల్‌లో పనిచేసిన లక్ష్మయ్యపై మొదటి నుంచి పలు అవినీతి ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల సంస్థాన్‌నారాయణపురంకు బదిలీ చేస్తూ సిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు సైతం వచ్చాయి. తనకున్న రాజకీయ పలుకుబడితో బదిలీని నిలుపేదల చేసి చౌటుప్పల్‌లోనే ఎస్ఐగా పనిచేస్తున్నాడు. ఇటీవల సివిల్ వివాదంలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసేందుకు ఉన్నతాధికారులు అరెస్టు వారెంట్‌తో సదరు ఎస్ఐని పంపారు. ముందస్తు సమాచారం ఇవ్వడంతోనే ఓ వ్యక్తి తప్పించుకునేందుకు ఎస్ఐ సహకరించారని అప్పట్లో ప్రచారం సాగింది. ఈదే విధంగా దాబాల వద్ద సైతం లంచాకుల పాల్పడుతూ అక్రమ సిట్టింగులకు పాల్పడటంతో పాటు వారికి కొమ్ము కాస్తూ సమాచారం ఇచ్చిన వ్యక్తులపై కేసులు నమోదు చేశారని, ఈ విషయంపై సిపి కార్యాలయానికి సమాచారం అందించడంతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి మల్టీజోన్-2 ఐజి కార్యాలయానికి బదిలీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

రాష్ట్రీయ స్వయం సేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి మండల ఉపాధ్యక్షులు గొల్లూరి యాదగిరి సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో దోసోజు వెంకటాచారి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, గూడూరు ఇంద్రసేనారెడ్డి, గూడూరు మంజునాథ్‌రెడ్డి, కోగోరి శ్రావణ్, నీళ్ల సురేష్, బద్దం సాయికిరణ్, బద్దం రామ్, రాహుల్, పాలకూర సాయి తదితరులున్నారు.



## దళిత ఎమ్మెల్యే పై అగ్రకుల నాయకు లువిషం చిమ్మటం మానుకోవాలి

*... .. తుంగతుర్తి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

.. దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రకుల నాయకు లు రోజు రోజుకు ఆయనపై విషం చిమ్మటం మానుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రతి గ్రామ గ్రామ నా గడపగడపకు తిరిగి నాయకులను కార్యకర్తలను పలకరించి వారి అభివృద్ధిలో భాగస్వామ్యం అయినా వ్యక్తి మన ఎమ్మెల్యే మందుల సామేల్ అని ఆయనపై అగ్రకుల నాయకుల పెత్తనం ఏంటని ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆయనను సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ అగ్రకుల నాయకుల ఆదరాభిమానుల కోసం నియోజకవర్గ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఉన్నది లేనట్టుగా చెప్పి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులకు ఎమ్మెల్యే పై తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ దొంగచాటుగా పదవులు తెచ్చుకోవడమే కాకుండా ఎమ్మెల్యే పే అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్థరహితమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులను స్థానిక ఎమ్మెల్యే అందించడం జరుగుతుందని, అది తెలియకుండానే నియోజకవర్గంలో



ఎమ్మెల్యే పెత్తానం చెల్లదని ఆయన సంతకం చెల్లదని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తూ దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారని అన్నారు. అలాంటిది పార్టీ గీత దాటి ఎమ్మెల్యే పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వ్యక్తులకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు . తెలంగాణ ఉద్యమ నాయకులు సౌమ్యుడు అయినా సామెల్ కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇచ్చి గౌరవించగా ఎన్నికల రణరంగంలో తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 భారీ మెజార్టీతో ఈ ప్రాంత ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడి కొద్ది మంది ఎమ్మెల్యే పై చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోకుంటే యావత్ దళిత జాతి తరపున తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, గుగులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండల ప్రత్యేక అధికారిణి గా శాంతినిర్మల నియామకం

*రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



రాజపేట మండల ప్రత్యేక అధికారిణి గా శాంతినిర్మలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ స్థానంలో యాదగిరిగుట్ట వ్యవసాయ శాఖ ఏడిఏ వి. శాంతినిర్మాలను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నాలుగు పథకాల ఎంపికలో మోడల్ గ్రామం బూరుగుపల్లి లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో అనార్హులను ఎంపిక చేసి అర్హులను వదిలిపెట్టడం కారణమని పలువురు భావిస్తున్నారు.

## సిపిఐ సీనియర్ నేత మృతి.

*రాజాపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

రాజపేట సిపిఐ సీనియర్ నేత మాజీ మండల కార్యదర్శి నమిల గ్రామానికి చెందిన గవ్వల బిక్షపతి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు బిక్షపతి పార్థివ దేహం పై కమ్యూనిస్టు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. బిక్షపతి పార్టీ కోసం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు కొల్లూరు రాజయ్య, చిగుళ్ల లింగం, జీడిపల్లి ఉప్పల్ రెడ్డి, పండుగ పెద్దులు, శివ లీల, భాషమైనా రవి, తదితరులు సంతాపం తెలిపారు.



## ఘనంగా శ్రీ తిరుపతమ్మ గోపయ్యల కల్యాణం

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*

మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో స్వామి అమ్మ వార్ల శాంతి కల్యాణం మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు . ఈ సంధర్బంగా హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ లావణ్య దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదులు, మాజీ ఎంపీటీసీ చీకూరి రాజారావు, న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మాసంపల్లి సైదులు, ఏలిసెట్టి



ఆంజనేయులు, కాల్వ నాగేశ్వరరావు ఐతగాని సైదులు, సిద్దెల బిక్షం, ఎలిసెట్టి వెంకటేశ్వరరావు, కాల్వ వెంకటేశ్వరరావు, నందిగామ శ్రీను, కాల్వ వీరేశ్వర రావు, చీకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చరణ్ దాస్ శతజయంతి ఉత్సవాలు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న చరణ్ దాస్ శత జయంతి ఉత్స వాలలో భాగంగా మంగళవారం విశ్వశాంతి, రుద్ర యజ్ఞం, మాతాజీ ప్రణవమయి పర్యవేక్షణలో, వీరశైవ వేద బ్రాహ్మణుల సమక్షంలో అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. సాధు మహాత్ముల ప్రవచనాలలో భాగంగా మాత ప్రణవామయి స్వాగత ఉపన్యాసం చేస్తూ గురువే బ్రహ్మ గురువే విష్ణువు గురువే మహాదేవుడని, జీవితంలో అనుష్టాన ప్రాధాన్యతను గురించి వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణానంద మఠం మాతాజీ ప్రవచనంలో హిందూ ధర్మ వైభవం గురించి ఎన్నో విషయాలు తెలియజేస్తూ ప్రణవముతో ఓంకారాశ్రమమునకు గల సంబంధం గురించి వివరిస్తూ ఓం అనే మంత్రంలో దాగి ఉన్న ఆకార ఉకారాలను ఏ విధంగా ఉచ్చరించాలనె విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

*గరిడేపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ పదేళ్ల పాలన కాలంలో లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతన్న వ్యవసాయానికి సబ్సిడీలు ఎత్తివేసి కార్పొరేటర్ల వైపు మొగ్గు చూపుతున్నారని విమర్శించారు. రైతాంగానికి ఉత్పత్తి అయ్యే ఖర్చు కంటే మరో 50 కలిపి రైతన్ననికి ఇవ్వాలని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం మాటలకే పరిమితమైందన్నారు. రైతులు పంట రుణాలు తీసుకుంటే బ్యాంకులో వెంటపడి వసూలు చేస్తున్నారని, కార్పొరేటర్ కంపెనీల రుణాలు మాత్రం



వసూల్ చేయడం లేదన్నారు. ఒక్క డిఏపీ కట్టపై 630 రూపాయలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. యానాల సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల సైదయ్య, బొల్లిపల్లి శ్రీనివాస్, మండవ సైదులు, సారెడ్డి సైదిరెడ్డి, యమగాని వెంకటేశ్వర్లు, బిక్షం, మాజీ ఎంపిటిసి యానాల సుశీల, రాయిరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం విజ్ఞాన విహారయాత్రలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలతో పాటు విజ్ఞాన, విహార యాత్రలతో విజ్ఞానం పెరుగుతుందని అందుకోసం ములకలపల్లి నుండి నాగార్జునసాగర్ కు విహారయాత్రకు వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపాధ్యాయులు శ్రీశైలం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



## కోళ్లలో వైరస్, చికెన్ కు దూరంగా ఉండాలని సూచన,

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.*



మండలం లో, ఉన్న కోళ్ల రైతులకు తెలియ చేయునది ప్రస్తుతం కోళ్లకు ప్రబలతున్న వైరల్ జబ్బుల వలన అధిక మొత్తంలో కోళ్లు అనారోగ్యం బారిన పడి మరణిస్తున్నాయని, అనారోగ్యంగా ఉన్న కోళ్లకు తగిన చికిత్స అందించాలని, చనిపోయిన కోళ్లను సరైన పద్ధతిలో పూడ్చి పెట్టవలెనని చనిపోయిన కోళ్ల నుండి ఆరోగ్యకరమైన కోళ్లకు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.చనిపోయిన కోళ్లను ఎట్టి పరిస్థితుల్లో కుంటలు, కాలువలు, బహిరంగ ప్రదేశాలలో పడవేయ వద్దని , కోళ్ల ఫామ్ లలో పనిచేసే సిబ్బంది, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి, అదేవిధంగా కోళ్ల ఫారాల లో, పెరటి కోళ్లను పెంచే ఇళ్లల్లో శానిటైజేషన్, క్రిమిసంహారక మందులు చల్లె విదంగా తగు జాగ్రత్త లు తీసుకోవాలని,అధిక సంఖ్యలో కోళ్లు మరణిస్తే అట్టి సమాచారాన్ని మండల పశు వైద్య అధికారి, డాక్టర్ వినయ్ కుమార్ కు తెలియ పరచి, తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## పశువుల్లో వ్యాధినిరోధక శక్తుల పెంపే లక్ష్యం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

పాడి పశువులు, జీవాలు, కోళ్ల పందుల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపే లక్షయంగా పశుసంవర్ధక శాఖ పనిచేస్తుందని హైదరాబాదులోని రాజేంద్రనగర్ పౌల్ట్రీ పరిశోధన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి సుచిత్ర సేన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐ సి ఏ ఆర్ డైరెక్టర్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్ ఆధ్వర్యంలో పాడిపశువులు, జీవాలలో సూక్ష్మజీవుల రోగానికి శక్తిని తెలుసుకునేందుకు నమూనాలని సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నమూనాల సేకరణ వల్ల రోగనిరోధక శక్తిని వృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టవచ్చున్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ చిట్యాల నాగేంద్ర, సిబ్బంది రాహుల్ తదితరులున్నారు.



# పాతగుట్టలో మనోహరంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

### -అలరింపజేసిన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లాలోని పాతగుట్టలో గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ తరుణంలో మంగళవారం ఉదయం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం పారాయణీకులచే చతురే ్వదవ ారాయణములు, నిత్య హవనములు, మూలమంత్ర, మూర్తిమంత్ర జపములు, శ్రీలక్ష్మీ అష్టోత్తర నామ జపములను ఘనంగా నిర్వహించారు. ఉదయం 11.30 నిమిషాలకు శ్రీస్వామి వారి అమ్మవారల కళ్యాణ ఉత్సవ మూర్తులను అలంకరించి గరుఢ వాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకను ఆలయ ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా పాంచరాత్రగమానుసారంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం నిత్యారాధనల అనంతరం రథాంగ హోమం, రథబలి, శ్రీస్వామి వారి దివ్య విమాన రథోత్సవం మొదలగు వేడుకలను శ్రీపాంచ రాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చకబృందం, వేదపండితులు, సుముహూర్తంలో శ్రీస్వామి వారి, అమ్మవారి కళ్యాణ వేడుకను నేత్రపర్వంగా నిర్వహించారు. మహామంత్ర పుష్ప పఠనం, చతుర్వేద పారాయణములు, మహదాశీర్వచనం, నిర్వహించారు. సర్వాంగ సుందరంగా రంగు రంగుల పుష్పాలతో అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి భఖ్తుల మంగళ హారుతలతో, నామ సంకీర్తలతో అంగరంగ వైభవంగా భక్తకోటిని అనుగ్రహించుటకు తిరువీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

### -అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం పలువురు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరింప చేశాయి. దేవస్థానం ఆవరణంలో సాయంత్రం 4 గంటల నుంచి 4.45 గంటల వరకు శ్రీరామ భక్త భజన మండలి (మల్లాపురం) వారిచే భజన కార్యక్రమం అనంతరం 4.45 నుంచి 5.30గంటల వరకు శ్రీగాయత్రి మహిళా భజన మండలి (యాదగిరిగుట్ట) వారిచే భజన కార్యక్రమం, 5.30 గంటల నుంచి 6.15 గంటల వరకు జై శ్రీరామ మహిళ భజన మండలి (యాదగిరిగుట్ట) వారిచే భజన కార్యక్రమం, 6.15 గంటల నుంచి 7 గంటల వరకు హరీష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన, గంటల నుంచి 7.45 వరకు అన్నదానం సహస్ర, ఏలూరి యామినిచే కూచిపూడి నృత్యం, అనంతరం రాత్రి 7.45 నుంచి 8.30 గంటల వరకు సాంస్కృతిక విశ్వకళామండలి, రాంపల్లి నర్సయ్య బృందం (హైద్రాబాద్) వారిచే కూచిపూడి నృత్యం, అనంతరం గడ్డం సుదర్శన్ బృందం (యాదగిరిగుట్ట) వారిచే చిందు యక్షగానం నిర్వహించారు

# అభివృద్ధిలో దూసుకుపోతున్న భువనగిరి నియోజకవర్గం

### -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందని గత రెండు మూడు రోజుల నుంచి టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ పిలుపునివ్వడం జరిగింది, మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తే తగిన మూల్యం చెల్లిస్తారని పోచంపల్లి మండలంలో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు శరవేగంగా జరుగుతున్నాయని సంవత్సర పాలనలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్




పార్టీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల చంద్రమోళి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుణిగంటి వెంకటేష్ గౌడ్, చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షురాలు మెరుగు శశికళ, కుక్క కుమార్, సామల రాజిరెడ్డి, కీర్తి సంజీవ, జునుకల జై సూర్య, సయ్యద్ అజాస్, రామస్వామి బాల్ రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

మేళ్లచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమాల్లో భాగంగా ఎంపిటిసి, జడ్పీటీసిల ముసాయిదా ఓటర్ల జాబితాలను, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలను బహిరంగంగా ప్రదర్శించి నోటీస్ బోర్డులకు అంటించారు. అభ్యంతరాలు ఉన్నచో ఈనెల 13వ తేదిలోపులో లిఖితపూర్వకంగా తెలియజేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, మహ్మద్ అబ్దుల్ సుభానీ, గోపిశెట్టి చంద్రకళ, షేక్ అబ్దుల్ రహవ ాన్, చక్రవర్తి, మహ్మద్ అబ్దుల్‌ఫరీద్, ఆకాశపు వ న్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, సునిత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీపుష్పయాగం మహాపూర్ణాహుతి పల్లకీ సేవలు

మేళ్లచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీసీతా సమేత శ్రీరామచంద్రస్వామి, లక్ష్మణ, హనుమాన్ ఆలయంలో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమా ల్లో భాగంగా మంగళవారం శ్రీపుష్పయాగం, మహాపూర్ణాహుతి, పల్లకీ సేవలు, శ్రీచక్రస్నానం, ద్వాదశ ఆరాధనలు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలను చెరుకువాడ పద ్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటలపై ఆశీనులై జరిపించారు. ఈ కార్య క్రమాల్లో జనరల్ మేనేజర్ జనార్ధన్‌రెడ్డి దంప తులు, సెక్యూరిటీ డీజీఎం, ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు, భాస్కరాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపి పవన్‌కువ ారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో పాడి గేదెలను పెంచాలి

### - జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావు

మేళ్లచెరువు ఫి|బ్రవరి 11 ప్రభాతవార్త



స్థానిక పశువైద్యశాల ఆవరణలో మంగళవారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత పశువైద్య శిబిరంను జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి మాట్లాడుతూ రైతులంతా పాడి గేదెలను అధిక సంఖ్యలో పెంచాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఎండాకాలంలో పశువులకు సరిపడా పశుగ్రాసం దక్కాలని, పుష ్కలంగా నీరు అందించాలని కోరారు. వేలాది గొర్రెలకు, మేకలకు, పశువులకు ఉ చిత వైద్యంను, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు ,శ్రీనివాస రావు, రత ్నం, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ పెంటయ్య, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ మధునాయక్, డాక్టర్ సత్యావ పశువైద్య సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, పరిశ్రమ అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి సింధూరంతో, వివిధ పుష్పమాలలతో అలంకరణ, శ్రీహనుమా చాలీసా పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.